


# భూ భారతిపై తహసీల్దార్లకు అవగాహన

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16వ పేజీలో...




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 31, మే 2025 | 16 పేజీలు




# మద్దతు ధరలపై.. అన్నదాతల.. పెదవి విరుపు

## రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులు పట్టని కేంద్ర ప్రభుత్వం

- పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరల ప్రకటనకు డిమాండ్
- మార్కెట్ ధరలకంటే తక్కువ అంటున్న రైతులు
- యధా ప్రకారం వడ్డీ రాయితీ పథకం అమలు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించింది. పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిభంధకము ఏర్పడడంతో పంట నష్టం వాటిల్లుతుంది. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించినప్పటికీ వాతావరణం లో మార్పుల కారణంగా పలు రకాల తెగుళ్లు వరి పైర్లకు సోకి నష్టపోతున్నారు. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తుండడంతో పెట్టుబడి పెరుగుతుంది. మాగాణి, మెట్ట పంటల సాగు పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ప్రతి సంవత్సరము వానాకాలం పంట చేతికి వచ్చే సమయానికి తుఫానులు రావడం పంటలు దెబ్బతినటం జరుగుతుంది. యాసంగి పంట చేతికొచ్చేసరికి అకాల వర్షాలు ఈదురు గాలులు రైతులను నట్టేట ముంచుతున్నాయి. దీంతో పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతున్నారు. పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయము భారంగా పరిణమించింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభాతవార్త, వరంగల్ బ్యూరో

వ్యవసాయమే జీవనాధారమైన వారు తప్పని పరిస్థితుల్లో పంటల సాగు చేయక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ఈనెల 28న కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన పంటల మద్దతు ధర ఒకవైపు రైతులను మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. మద్దతు ధరలు ఆశాజనకంగా లేవని రైతులు అంటున్నారు. ప్రభుత్వం కూడా అదే పాట పాడుతుంది. కనీసం మద్దతు ధరలు ఆశాజనకంగా ఉంటే తమకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోవచ్చని రైతులు అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఈనెల 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 14

# లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందించాలి

16వ పేజీలో...

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్





16వ పేజీలో...

# మొలకెత్తలేదా.. ఐతే సైంటిస్టును పంపిస్తాలే..!

- రైతుతో ఎరువుల కంపెనీ డీలర్ నిర్లక్ష్య ధోరణి
- ఆరు రోజులైనా మొలకెత్తని వరివిత్తనాలు

బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :

అసలే నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్న తరుణం.... ఈ నేపథ్యంలో ఓ కంపెనీకి చెందిన వరి విత్తనాలు మొలకెత్తడం లేదని రైతు ఆవేదన పడుతుంటే ఎరువుల దుకాణం యజమాని సైంటిస్ట్ నీ ఇంటికి పంపిస్తా లే... అంటూ రైతును చిన్నచూపుతో హేళనగా మాట్లాడరని రైతు గొడుగు సతీష్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన బాధిత రైతు గొడుగు సతీష్ మాట్లాడుతూ..

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఏరియా జిఎం



16వ పేజీలో...







## మద్దతు ధరలపై అన్నదాతల పెదవి విరుపు

(మొదటి పేజీ తరువాయి..)

పంటలకు సంబంధించి మద్దతు ధరలను ప్రకటించిన సంగతి తెలిసిందే. మద్దతు ధర ప్రకటనపై ప్రభుత్వము పెదవి విరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము చేసిన సిఫారసుల కంటే తక్కువగానే ధరలు పెంచినట్లు అంటున్నారు. వరి కి మద్దతు ధర కేవలం 69 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 202526 వానాకాలం సీజన్ కు గాను 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. గత సంవత్సరంతో పోలిస్తే పెంచిన మద్దతు ధరలు తక్కువే అంటున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే వరి, కంది, పెసలు, మినుము, పొద్దు తిరుగుడు, నువ్వులు, నైగర్ సీడ్ ధరల పెరుగుదల ఈసారి తక్కువే అని పలువురు రైతులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వము మద్దతు ధరలను ప్రకటించగానే గ్రామాల ప్రధాన కూడళ్ళలో రైతులు ధరలపై చర్చించుకుంటున్నారు. జొన్న, రాగి, వేరుశనగ, సోయాబీన్, పత్తి పెరుగుదల అధికంగానే ఉంది. దేశంలో నూటికి 70 శాతం వరకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో కనీస మద్దతు ధరలు పెంచితేనే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఇబ్బందుల నుండి గట్టెక్కనున్నారు. లేని పక్షంలో ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయే పరిస్థితి నెలకొంది. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీస మద్దతు ధరలు పంటలకు ప్రకటిస్తారని ఆశించిన అన్నదాతకు నిరాశ మిగిలింది. రాష్ట్ర ప్రభుత్వము చేసిన సిఫారసులు కేంద్రం అంతగా పట్టించుకోలేదని స్పష్టమవుతుంది. 202526 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వము వివిధ పంటలకు సంబంధించి మద్దతు ధరలు ప్రకటించాలని కేంద్రానికి సిఫారసు చేసింది. కానీ ప్రకటించిన మద్దతు ధరలన్నీ తక్కువగానే ఉన్నాయని రైతులు వాపోతున్నారు. మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయంటున్నారు. ప్రతి సంవత్సరం పెట్టుబడి పెరుగుతుంది. వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రవాణా ఖర్చులు, కూలీల ధరలు పెరుగుతున్నాయి. పెట్టుబడి కూడా పెరుగుతుంది. ఈ క్రమంలో మద్దతు ధరలు తమకు లాభదాయకంగా లేవని రైతులు అంటున్నారు. వరి సాధారణ రకం క్వింటాలుకు 3000 రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి సిఫారసు చేయగా 2369 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. అదేవిధంగా వరి ఏ గ్రేడ్ క్వింటాలుకు 3200 మద్దతు ధర ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయగా 2,389 రూపాయలు మద్దతు ధర కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. పత్తి మధ్యరకం క్వింటాలుకు 8121 రూపాయలు ఇవ్వాలని కోరగా 7710 రూపాయలు ప్రకటించింది. మొక్కజొన్న క్వింటాలుకు 2900 రూపాయలు ఇవ్వాలని కోరగా 2400 రూపాయలు ప్రకటించింది. వేరుశనగ క్వింటాలుకు 8000 రూపాయలు ఇవ్వాలని సిఫారసు చేయగా 7263 రూపాయలు మాత్రమే ప్రకటించింది. కందులు క్వింటాలుకు 9,200 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వము కోరగా కేంద్ర ప్రభుత్వము ఎనిమిది వేల రూపాయలు ప్రకటించింది. పెసలుకు 9000 ఇవ్వాలని కోరగా 8768 రూపాయలు కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వము సిఫారసు చేసిన మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వము ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదనేది స్పష్టం అవుతుంది. అదేవిధంగా జొన్న హైబ్రిడ్, జొన్న సాధారణ రకాలకు కూడా ఆశించిన స్థాయిలో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించలేదు. మార్కెట్ ధరల కంటే తక్కువగానే ఉన్నాయని రైతులు అంటున్నారు. ఏ రైతును కదిలించిన ఇదే సమాధానం చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము మరోసారి కేంద్రంపై ఒత్తిడి తేవాలని అంటున్నారు. మార్కెట్ యార్డ్ లో మంచి ధరలు వస్తున్నాయని రైతులు అంటున్నారు. ఈసారి రుతుపవనాలు కూడా ముందుగానే ప్రవేశించాయి. రోహిణి కార్తె లో తొలకరి పలకరించడంతో వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు రైతులు సమయత్తమవుతున్నారు. వర్షాలు కూడా ఈ సంవత్సరం బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. వానాకాలం, యాసంగి రెండు పంటలు పుష్కలంగా పండుతాయి అని రైతులు భావిస్తున్నారు. కానీ కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు మాత్రం ఆశాజనకంగా లేవంటున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీ పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వము నిధులు కేటాయించింది. ఈ పథకం కూడా రైతులకు ప్రయోజనాన్ని కల్పిస్తుంది. పంట సాగు నిమిత్తం 3 లక్షల వరకు ,వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల నిమిత్తం రెండు లక్షల వరకు అందిస్తున్న రుణాలపై 4.5శాతం వడ్డీ రాయితీ అందిస్తున్నారు. ఇందులో ఒకటి పాయింట్ ఐదు శాతం వడ్డీ రాయితీ సకాలంలో తిరిగి చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా మూడు శాతం మొత్తాన్ని అందిస్తారు. దీంతో రైతులకు నికరంగా నాలుగు శాతం వడ్డీ పడుతుంది. ఈ పథకాన్ని యధా ప్రకారం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ రోజురోజుకు పెరుగుతుండడంతో పెట్టుబడి కూడా పెరుగుతుంది. యంత్రాల వినియోగం అధికమైంది. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి ఇతర పంటలు సాగు చేసే రైతులకు పెట్టుబడి అనుకున్న దానికంటే ఎక్కువ అవుతుంది. చెరువులు, కెనాల్స్ పరిధిలో పంటలు సాగు చేస్తున్న రైతులకు కొంత మేరకు పెట్టుబడి తగ్గుతుంది. ఒక్క వ్యవసాయ బావి తవ్వాలన్నా ఒక్క బోరు వేయాలన్న వేల రూపాయలు ఖర్చు దీంతో రైతులకు పెట్టుబడి పెరుగుతుంది.ఈ క్రమంలో మద్దతు ధరల ప్రకటన ఆశాజనకంగా ఉండాలని పలు రైతులు కోరుతున్నారు. దేశానికి వెన్నుముక అయినా రైతాంగాన్ని ఆదుకున్నప్పుడే ప్రజల సుభిక్షంగా ఉంటారు. ఎండనక వాననక ఆరుగాలం కష్టించి అన్నం పెడుతున్న అన్నదాత సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుంది.

## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త:





రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు మంథని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా రక్తదానం నిర్వహించారు .అలాగే పండ్ల పంపిణీ కూడా చేసారు.ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్ ఆధ్వర్యంలో మంథని మాత శిశు హాస్పిటల్ లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. బిసి సెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస ఆధ్వర్యంలో దత్తాత్రేయ గుడిలో పూజలు చేయడం నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, లైసెట్టి రాజు, టి. రాజు, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలీ ప్రసాద్, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గజనవెనా సదయ్య ఎంపీపీ చైర్మన్ రావిడి తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ఎండి మునీర్ వైస్ చైర్మన్ సబని రాయమల్లు యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ మాజీ సర్పంచ్ మాదాస్ సతీష్ , మాజీ ఉప సర్పంచ్ కొమరయ్య గౌడ్ ,మాజీ ఎంపిటిసి బంగారి రమేష్ ,డైరెక్టర్స్ ఉన్నారు

## బిట్టుపల్లిలో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో ఘనంగా రాష్ట్ర ఐటీ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను బిట్టుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు చల్ల ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు, గువ్వల రాజమల్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భగత్, కాసు రాజు, తోట మల్లయ్య, పోగుల లక్ష్మయ్య, పోగుల బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 83 కెనాల్‌ను పర్యవేక్షించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని

మంథని రూరల్ ప్రభాతవార్త:



83 కెనాల్ ను సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని శుక్రవారం ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా మంథని మండలంలోని మైది పెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల ఎస్సారెస్పీ డి 83 కెనాల్ లో పూటిక తీత పనులను పర్యవేక్షి ంచారు. పనులను పరిశీలించి అనంతరం కూలీలతో వారు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కాలువ వెంబడి ఉన్నటువంటి జంగల్ కటింగ్ పూటికతీత పనులను పూర్తి చేయాలని టెల్ ఎండ్ వరకు రైతుల పొలాలకు నీరు అందించే విధంగా ఉపాధి హామీ కూలీలు పూర్తిగా సిల్టును తొలగించాలని తెలిపారు. ఈ పనిలో సుమారుగా 100 మంది కూలీలు పనిచేశారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి ,మండల ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమాధికారి పెనుకుల సదానందం ,జూనియర్ ఇంజనీర్ జే రాజేశం, టెక్నికల్ అసిస్టెంట్ సారమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ మొగిలి, కూలీలు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజి రెడ్డి,రాజా కుమారి పెళ్లి రోజు సందర్భంగా నాగేపల్లి, రత్నపూర్ గ్రామాల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు సింగరేణి యువబల సభ్యులు అందజేశారు.అనంతరం మిరియాల రాజి రెడ్డి యువసేన సభ్యులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు మిరియాల రాజిరెడ్డి అని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయమన్నారు. అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం,మిరియాల రాజి రెడ్డి యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, విరగొని సంతోష్,రాజశేఖర్ రెడ్డి,శ్రీకాంత్ రావు ,గండి శ్రీనివాస్ ,చంద్ర శేఖర్, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న టీజీ ఎడ్ సెట్ ప్రవేశ పరీక్ష

ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :



తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1వ తేది (ఆదివారం)న 2025-26 విద్యా సంవత్సరంలో బి.ఇడీ కోర్స్‌లో ప్రవేశాల కొరకు నిర్వహించు టీజీ ఎడ్‌సెట్-2025 ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు అన్నిఏర్పాట్లు చేసినట్టు, కాకతీయ విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు, టీజీ ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ఆచార్య బైరు వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, టీజీ ఎడ్‌సెట్-2025 ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు మొత్తం 38,758 మంది అభ్యర్థులు నమోదు చేసుకునట్టు, వీరిలో పురుషులు7218, మహిళలు 31,539, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నట్టు, మొత్తం 74పరిక్షా కేంద్రాలలో పరిక్షలలో, రెండుసెషన్‌లలో, మొదటి సెషన్ ఉదయం 10.00గంటల నుంచి 12.00గంటల మధ్య, రెండవ సెషన్ మధ్యహ్నాం 2.00 గంటల నుంచి 4.00 గంటల మధ్య నిర్వహిస్తునట్టు, అభ్యర్థులు తమకు కేటాయించిన సెంటర్‌లో ఉదయం సెషన్ అభ్యర్థులు 8.00గంటల, మధ్యహ్నాం సెషన్ అభ్యర్థులు 12.00గంటల లోపు రిపోర్ట్ చేయాలనీ, ఉదయం 9.30మధ్యహ్నాం 1.30అనంతరం అభ్యర్థులను పరిక్షా కేంద్రం లోనికి అనుమతించటం జరుగదని, ఒక నిమిషం నిబంధన అమలు లో ఉంటుందని, హాల్ టికెట్‌తో పాటు, ఆదార్‌కార్డు లేదా, పాన్‌కార్డు లేదా, పాస్‌పోర్ట్ లేదా, ఓటర్ ఐడెంటిటీ కార్డు లేదా, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ పెన్ తమవెంట కలిగి ఉండాలని, అభ్యర్థుల హాల్ టికెట్‌తో పాటు వెనుక వైపు పరిక్షా కేంద్ర లొకేషన్‌ను కుడా డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని, అవసరమైతే ముందురోజే పరిక్షా కేంద్రాన్ని తెలుసుకోవాలి అని అ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ సాధారణం !

ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :

ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని అయితే మనం పని చేసిన రోజులలో నిర్వహించిన కార్యక్రమాలు జీవితాంతం గుర్తుంటాయని అంతేకాకుండా సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి మనం పనిచేసిన ఉద్యోగ విధానమే మనకు పేరు తీసుకువస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆఫీస్ సబ్బార్డినేట్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎండి సుకూర్‌ను కళాశాలలో ప్రిన్సిపల్ ఉద్యోగస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, బోధ నేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్, ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యువజన సంఘాలు బాధ్యత తీసుకోవాలని పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే బాధ్యత, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మండలంలోని యువజన సంఘాలు బాధ్యత తీసుకోవాలని కోరారు. అన్ని మౌళిక వసతులను, కలిగి ఉన్న ఉన్నత విద్యార్హతలపై అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడాని కృషి చేస్తుందని హామి ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుండి మన జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో బట్టి విధానం కాకుండా విద్యార్థులకు ఐఎఫ్‌పీబీల ద్వారా డిజటల్ విద్యాభోదన ఉంటుందని ఈ విధానం వల్ల విద్యార్థులు విషయాన్ని సులభంగా నేర్చుకుంటారని దీనిని మన మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కే.శ్రీధర్, బైరి తిరుపతి, అయిత రమేష్, శాంతికిరణ్ పాల్గొన్నారు.



## జులై 7న కేయూ స్నాతకోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం జూలై 7 (సోమవారం) జరుగుతుందని, జనవరి 1, 2020 నుంచి మే 31, 2025 మధ్య పీహెచ్‌డీ అవార్డు అయిన అభ్యర్థులకు 23వ స్నాతకోత్సవంలో తమ డిగ్రీ సర్టిఫికేట్‌లు పొందటానికి జూన్ 16, 2025 గడువు తేదిలోపు రూ.1000 చెల్లించి ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలి అని, గత స్నాతకోత్సవం సందర్భంగ జనవరి 1, 2020 నుంచి ఆగష్టు 17, 2022 ఆన్లైన్‌లో ఫీజు చెల్లించి నమోదు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనవసరం లేదు కానీ, వారు కట్టిన ఫీజు రశీదు, పీహెచ్‌డీ అవార్డు అయిన ప్రెస్ నోట్ మాత్రం అప్ లోడ్ చేయాలని తెలియచేస్తూ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

## పడిదల నవీన్‌కుమార్‌ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు

పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త



పరమేశ్వర హ్యాండిక్రాప్ సర్వీస్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ పడిదల నవీన్‌కుమార్‌ని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల నవీన్ శాలువాతో శుక్రవారం సన్మానించారు. పర్వతగిరి మండల పరిధిలోని చెన్నారం గ్రామస్తులు ప్రైవేటు ప్రాజెక్టు లిమిటెడ్ చైర్మన్ పడిదల నవీన్‌కుమార్, పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకుబ్ షావాలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, నవీన్‌కుమార్‌ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ మొదటిసారిగా కుటుంబ సమేతంగా అన్నారం యాకుబ్ షావలి దర్గాను దర్శించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్‌నాయక్, చిన్నపాక శ్రీనివాస్, లకావత్ నవీన్, విజేందర్‌రెడ్డి, నవీన్, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ I సందర్శించిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలామన్

మే 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తేదీ 30.5.2925 శనివారం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలామన్ వరంగల్ 1 డిపో ను సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలోని అందరి సిబ్బందిని ఉద్దేశించి డిపో గేట్ మీటింగ్ పెట్టి మాట్లాడుతూ డిపో ఆదాయం పెంచడం, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం గురించి, కార్మికుల శ్రేయస్సు గురించి టి జి ఎస్ ఆర్ టి సి తీసుకుంటున్న చర్యల గురించి మాట్లాడడం జరిగింది. డిపోలోని టిమ్ము డ్యూటీ చేస్తున్న డ్రైవర్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లను సన్మానించడం జరిగింది. వరంగల్ 1 డిపో సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించి డిపో లాభనష్టాల గురించి వివరించడం జరిగింది. డిపోలోని వివిధ రూట్లలో ఉన్న ఆద్నాయ ను పెంచుటకు తగు సూచనలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమాన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ డిపో లో వివిధ హోదాల్లో ఉన్న 20 మంది తో ఒక టీం ను ఏర్పాటు చేయడం, వారి తో డిపో ఆదాయం పెంచుకునేందుకు కృషి చేయాలని, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ రెండు డిపోల లో జరిగిన కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, వరంగల్ 1 డిపో మేనేజర్ పి.అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ , వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, హనుమకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాజియా బేగం, రెండు డిపోల ఎం ఎఫ్ లు చంద్రశేఖర్, సమద్ లు ఏడీసీలు, కంట్రోలర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.






## భూపాలపల్లి లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### వృద్ధులకు వసతులు కల్పించిన యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్

భూపాలపల్లి, మే 30, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదత, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి అమృత వర్షిని వృద్ధాశ్రమలో యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ ఆధ్వర్యంలో వృద్దులకు భోజనం, పండ్లు, బ్రేడ్, బేడీషిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడారి విక్రమ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గన్నీ ఉన్నతమైన స్తానంలో ఉంచడానికి అనేక రంగాలుగా అహర్నిశలు కృషి చేస్తున్నారని హితవు పలికారు. శ్రీధర్ బాబు రానున్న రోజుల్లో ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండా లని



కోరుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మట్టేవాడ సురేష్, గుంటి చందు, ప్రేమ్, అఖిల్, తిలక్,మరియు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు శ్యామ్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన సంబరాలు

భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం పురస్కరించుకొని సింగరేణిలోని 11 నుంచి వచ్చిన వేలాది మంది కార్యకర్తల సమక్షంలో కార్మిక నేత జనక్ ప్రసాద్ కేకును కట్ చేసి సంబరాలు చేపట్టారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషరత్నం, కేంద్ర కమిటీ నాయకులు పలువురు ఏంటి సి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**కాళేశ్వరం, మే 30, ప్రభాత వార్త**



ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి యొక్క శవము అందాద 60 నుండి 65 సంవత్సరాలు కలిగి, గోదావరి నది ఒడ్డున చేపలు పట్టే వాళ్ళు గుర్తించి కాళేశ్వరం గ్రామపంచాయతీ కారోబార్ కు సమాచారం అందించగా అతను వెళ్లి చూడగా అక్కడ 60 నుండి 65 సంవత్సరాలు గల ఒక మగ వ్యక్తి శవము,క్రీమ్ రంగు చొక్కా, నీలి రంగు ప్యాంట్ వేసుకొని ఉండి, పక్కన కలుపు గడ్డి మందు బాటిల్ ఉండి కనిపించినది. అతను గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని తెలిపారు. దీనితో అనుమానంతో కారోబార్ దరఖాస్తు మేరకు కాళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేసవి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక !!!

### సర్కిల్ సూపరిండెంట్ మల్సూర్

**భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త**

వేసవి కార్యాచరణ ప్రణాళికా విజయవంతంగా అమలు చేశామని భూపాలపల్లి సర్కిల్ సూపరిండెంట్ బి . మల్సూరు స్పష్టం చేశారు. గత సంవత్సరం నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని , అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం వలన విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు . ఇందులో భాగంగా లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్ల 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ లను మహాముతారం, ధన్వాడ సబ్ స్టేషన్స్ లలో కొత్తవి నెలకొల్పామని, కాళేశ్వరం సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని రెండు 3.15 ఎం వి ఎ స్థానం లో రెండు 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేశామని వివరించారు . ఈ ప్రాంతాలలో పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థం పెంచడం వలన విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివారించగలిగాం అని తెలిపారు . ఇప్పటివరకు 76 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 39 ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని చెప్పారు . కొత్త ట్రాన్స్ఫార్మర్ సామర్థం పెంచడం వలన ఓవర్ లోడ్ ఇబ్బంది లేకుండా చేయగలిగామని అన్నారు . గత నవంబర్ నెల నుండి నిరంతరంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటూ వేసవి కాల ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని వెళ్లడం వలనే వియవంతం అయ్యిందని చెప్పారు . ఎక్కడైతే వోల్టేజ్ కు అనుగుణంగా హెచ్చు తగ్గులు లేకుండా ఉండటానికి లైన్ లలో ఎనిమిది 600 కెవిఎఆర్ బ్రాంచ్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని , వీటి వలన విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి దోహదపడుతుందని , వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్లు ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినం కాబట్టే, ఎటువంటి అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్ విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధత్తో పనిచేయడం వలనే విజయవంతం అయ్యిందని తెలిపారు .

## క్రికెట్ సీనియర్ క్రీడాకారులు రాజు మృతి

**చిట్యాల, మే 30 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన క్రికెట్ సీనియర్ క్రీడాకారుడు పిట్టల రాజు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. రాజు కు క్రికెట్ పై ఆసక్తి ఎక్కువ గ్రామానికి చెందిన ఎంతోమంది విడాకారులను తయారు చేశారు. మండల, జిల్లా, డివిజన్ స్థాయిల్లో జరిగిన క్రికెట్ క్రీడోత్సవాలలో రాజు పాల్గొని క్రికెట్ క్రీడల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన మృతి పట్ల గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మిత్రుడికి తల్లిదండ్రులు, భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. రాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## ఘనంగా ఐటీ మంత్రి జన్మదిన వేడుకలు

### మృత్యుంజయ హోమం నిర్వహించిన రాజబాబు, పవన్ శర్మ

### స్వామివారికి అభిషేకం అన్న ప్రసాద వితరణ చేసిన నాయకులు

**కాళేశ్వరం, మే 30, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర త్రిలింగ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి మంథని ప్రాంత ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దుద్దిల్ల శ్రీధర్ బాబు 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి కాంగ్రెస్ నాయకులు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యుల పేర్ల పైన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేశారు నాయకులు రాజబాబు, పవన్ శర్మ మాట్లాడుతూ ఐటి మంత్రి శ్రీధర్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా మృత్యుంజయ హోమం జరిపించడం పూర్వజన్మ సుకృతమని వారికి దేవుడి ఆశీస్సులు ప్రజల తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తూ నిత్యం ప్రజల మనిషిగా కొనసాగాలని ఆ దేవుడిని ప్రార్థించారు మహాదేవపూర్ జడ్పీటిసి గుడాల అరుణా శ్రీనివాస్ తో కలిసి ఆలయ ప్రాంగణంలో సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, అమృతపు సారయ్య, లేతకరి రవి, తునూరి సంతోష్, పానేం శ్రీనివాస్, కొండగొర్ల సంతోష్, కాంగ్రెస్ కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మహాముత్తారం, మే 30, ప్రభాతవార్త**



మహాముత్తారం మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో..జన హృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 56 వ జన్మ దినోత్సవ వేడుకలు మహాముత్తారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు... ..అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు,పడ్లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో, మహిళా మండల అధ్యక్షురాలు ధరం సోత్ సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్, ముక్కెర రాజమల్లుగౌడ్, మహ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు,రవీందర్, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరి రవి, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్, మధుకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, తాటి పోశయ్య, చిడం బాపు, నూకల రవి, భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, రామగిరి రాజయ్య,పుట్టపాక వీరాస్వామి, మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి,, యువజన,కాంగ్రెస్ నాయకులు, రజాకర్ మారపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, మంతెన వెంకటేష్, వావిళ్ళ రవీందర్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు మృతి

**దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బైగాని వీరస్వామి(74) అనారోగ్యంతో మృతిచెందారు. గత 32 సంవత్సరాల నుండి పత్రికా విలేఖరిగా విదులు నిర్వహించాడన్నారు. గత నెల రోజుల నుండి అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెందారు. మృతుడికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని జర్నలిస్టులు, పలు పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించి నివాళ్లర్పించారు. కాగా మృతుడి కుమారుడు బైగాని రఘును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చరవాణి ద్వారా పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



గురువారం పసర ఎస్.ఐ అచ్చు కమలాకర్ తమ సిబ్బందితో కలిసి పసర చౌరస్తాలో, గోవిందరావుపేట మండల కేంద్రంలో, బుసాపూర్ క్రాస్ రోడ్ లో, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో, మద్యం సేవించి వాహనాలు నడిపిన 43 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ సహాయంతో తనిఖీ నిర్వహించగా 45,500/ రూపాయల జరిమానా, ఒకరికి ఒక రోజు శిక్ష పడిందని, ఎస్సై కమలాకర్ తెలిపారు. మద్యం సేవించి పట్టుబడగా , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, ములుగు జిల్లా జె.ఎఫ్. సి. ఎం. మెజిస్ట్రేట్ జోష్న, ముందు హాజరుపరుచగ విచారణ చేసి 43 మందికి 45500/ వేల రూపాయల జరిమానా ఒకరికి ఒకరోజు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పసర ఎస్.ఐ కమలాకర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు, ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు

## కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,మే30,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని సొసైటి కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలు క్రమంతప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 45చెక్కులు, సిఎం సహాయనిధి చెక్కులు 61మొత్తంగా 106మంది లబ్ధిదారులకు 61లక్షల 95వేల 836రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయ లక్ష్మి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, చెరుకుపల్లి నరేందర్, సీతారాంరెడ్డి, కిషన్‌నాయక్, రవికుమార్, ఎస్సై తిరుపతి, తమ్మిశెట్టి వెంకటపతి, గుంజ వీరస్వామి, రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, ఎస్.కే బాబా, వీరబోయిన సంపత్, మండ నాగరాజు, పొతుగంటి సుమన్, బొమ్మకంటి రాంబాబు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇసుక కొనేదె ఇల్లు కట్టేదె

(పరకాల ప్రభాత వార్త)



సామాన్యులు ఇసుక కొనేదెట్ల.. ఇల్లు కట్టేదె? అనే పరిస్థితి నెలకొన్నది. సామాన్యుడి సొంతింటి కలకు ఇసుక ధరలు అడ్డుపడుతున్నాయి. టన్ను ఇసుక దొడ్డు రకం రూ.1600, సన్నరకం రూ.1800కు విక్రయిస్తున్నారు.ఇసుక ధర ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.6500 రూ.7000 వరకూ పలుకుతున్నది. గతంలో మాదిరిగా ఇసుక రవాణా చేయకుండా అధికారులు పెద్ద ఎత్తున ఆంక్షలు విధించడంతో మార్కెట్‌లో ఇసుకకు తీవ్ర కొరత ఏర్పడింది. ఒకవేళ సైప్లె పెరిగినా డీడీ, డీజిల్ ఖర్చులు, టోల్ చార్జీలు, రవాణా ఖర్చులు అన్నీ కలుపుకుంటే టన్ను ఇసుక రూ.2,000లోపు విక్రయించే అవకాశం లేదని రవాణాదారులు చెప్తున్నారు. ఇసుక కు రూ.1,600 చెల్లించి ఇసుక కొనుగోలు చేసినా ఇంటికి చేరేసరికి రవాణా చార్జీలు కలుపుకుంటే అదికూడా రూ.2,000కు తక్కువ ఉండే అవకాశం లేదని తేల్చి చెప్తున్నారు. మొత్తమ్మీద అక్రమాలను అరికట్టే పేరుతో ఇసుకపై ప్రభుత్వం చేసిన ప్రయోగం వినియోగదారులపై గుదిబండగా మారిందనడంలో సందేహం లేదు.అనుమతులు లేని దంపులువాగుల నుంచి ఇసుక అర్ధరాత్రి పట్టణానికి రవాణా అవుతున్నా పోలీసు అధికారులు కాని, సంబంధిత మైనింగ్ అధికారులు గాని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు ప్రాంతంలో, మమత కాలనీ తదితర ప్రాంతాల్లో ఇసుక డంపులు ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్నప్పటికీ స్థానిక అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుంటేనే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చునే వాదనలు నిర్మాణదారుల నుంచి వినిపిస్తున్నాయి.ఆకర్షిస్తున్న లాభంఏ వ్యాపారం చేయాలన్నా.. భారీగా పెట్టుబడులు పెట్టాలి. .నిర్మాణాలు పెరిగిపోవడంతో ఇసుక దందావైపు అడుగులుపరకాల మున్సిపాలిటీతో పాటు ఆయా మండలాల్లో ప్రధానంగా నిర్మాణరంగం ఆగకుండా దూసుకుపోతోంది. వందల సంఖ్యలోనే భారీ భవనాలు కడుతున్నారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల నిర్మాణాలకైతే లెక్కేలేదు. దీంతో ఇసుక తోడేసుకునే వారికి వరంగా మారింది. ఏ నిర్మాణమైనా ఇసుక లేనిదే పని కాదు. దీన్నే అవకాశంగా మలుచుకుని చాలా మంది ఈ దందాలోకి దిగుతున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులుగా చెలామణి అవుతున్న వారితో పాటు చోట మోట నాయకులు, కార్యకర్తలు ఈ దందాలను దర్జాగా నిర్వహిస్తున్నారు.

# తక్కువ బస్సులు ఎక్కువ ప్రయాణికులు

## తక్కువ బస్సులు ఎక్కువ ప్రయాణికులు

## మహాలక్ష్మి పథకంతో కిటకిటలాడుతున్న బస్సులు

(పరకాల ప్రభాత వార్త)



ఆర్టీసీ బస్సుల్లో మహిళా మణులకు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ప్రవేశపెట్టిన మహాలక్షి ్మ పథకం ద్వారా రోజుకు వందల సంఖ్యలో మహిళలు ప్రయాణం చేయడంతో బస్సులు తక్కువగా నడపడం ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో బస్సుల్లో ప్రయాణికులతో బస్సు కిక్కిరిసిపోయి ఇబ్బందులు పడుతూ ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పించిన బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ఆర్టీసీ అధికారులు ఉన్న బస్సులను ఎక్కువ శాతం పట్టణ ప్రాంతాలకు నడుపుతున్నారు. దీంతో పరకాల నుండి హన్మకొండ వెళ్లే మార్గానికి ఎక్కువ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు ప్రయాణించడం వల్ల ఒక్కొక్క బస్సుల్లో కాలు పెట్టే స్థలం లేక ప్రయాణికులు బస్సు సీట్లనే కాకుండా బస్సులో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. మహిళలు ఎక్కువ ప్రయాణం చేయడంతో పురుషులు డబ్బులు పెట్టి టికెట్ తీసుకుని కూడ బస్సుల్లో సీట్లు లభించక ఒక్కొక్కసారి బస్సుల్లో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని పురుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ప్రయాణించే మార్గాలకు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బందులకు కలగకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మహాలక్షి ్మ పథకంతో బస్సుల్లో మహిళలు ప్రయాణించేటప్పుడు రోజు సీట్ల కోసం గొడవలు చేసుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఈ విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం ఆర్టీసీకి ఆదాయం వస్తుందని చూస్తున్నారు తప్ప ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. మహాలక్షి ్మ పథకంతో బస్సుల్లో ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో బస్సులలో చాలామంది మహిళలు పురుషులు సైతం కాలు పెట్టని స్థలం లేకున్న ఇబ్బందులు పడుతూ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు దూర ప్రాంతాలకు అధిక బస్సులను నడిపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు సర్వే చేసి ఎక్కువ ప్రాంతం ప్రయాణించే రూట్ లకు ఎక్కువ బస్సులు నడపాలని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సాయి ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ.

“శాయంపేట,మే 30,(ప్రభాతవార్త



)శాయంపేట మండల కేంద్రంలోని సాయి ఎరువుల దుకాణంను మండల వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయి ఎరువుల దుకాణంలోని ఇన్వాయిస్ బుక్స్,పిసీలు,బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సీడ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోపడతాయని హెచ్చరించారు.విత్తన కొనుగోలు సమయంలో రైతులకు రసీదులు తీసుకొని భద్రపరచుకోవాలని అన్నారు.ప్రతి విత్తనాలు ప్రభుత్వం సూచించిన ధరకు మాత్రమే అమ్మాలని ప్రతి రైతుకు బిల్లు ఇచ్చి వాటిపై సంతకం తీసుకోవాలని సూచించారు. రోజు వారీగా ఎరువుల నిల్వను మండల వ్యవసాయ శాఖ అధికారికి సమర్పించాలని తెలిపారు. రైతులందరూ రిజిస్టర్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

# ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని కలిసిన ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

మే 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ 1 డిపో ను సందర్శించిన కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ ని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర , జోనల్ , రీజినల్ , డిపో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ డిపో అభివృద్ధికి ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమాన్ తో పాటు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిఆర్ఎం కె. భానుకిరణ్, వరంగల్ 1 డి ఎం అర్పిత పాల్గొనగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జోనల్, రీజినల్, డిపో కమిటీ నాయకులు గడ్డం తిరుపతి , బట్టు స్వామి ,అనిత మేడం , ఆర్. ప్రసాద్ , సుదర్శన్ , బిక్షపతి, ఆర్ కె స్వామి, ఏ. మురళి, కె. భద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రాష్ట్ర మంత్రికి ఘన సత్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటి,వాణిజ్య,పరిశ్రమల అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీదర్ బాబును యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు వినయ్ ఘనంగా సత్కరించారు.మంత్రి జన్మదినం సందర్భంగా శుక్రవారం కలిసి శాలువతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి అందరికి ఆదర్శ ప్రాయుడు అని కొనియాడారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## పరకాల ఏసీపి సతీష్ బాబు

పరకాల మే 30 (ప్రభాత వార్త)



నకిలీ విత్తనాలు ఎవరు విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఏసీపీ సతీష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న బిల్ బుక్స్‌ను, స్టాక్ రిజిస్టర్లతో పాటు నిల్వ ఉన్న విత్తనాలను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆమోదం తెలిపిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. రైతులు కూడా తాము తీసుకున్న విత్తనాలకు, ఎరువులకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తన డీలర్లకు విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మితే చర్యలు తప్పవన్నారు.రైతులు సైతం విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

మే 30, ప్రభాతవార్త,



హన్మకొండ టౌన్ :నేడు 31. 5. 2025 న శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటన లో తెలియజేశారు. హన్మకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయిన వోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హ నుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరి యు వరంగల్, హను మకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ అభిప్రాయాలను. సలహాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నాత్యతలోపం పనులకుశరగోపం,,?!!

## తాడ్వాయిలో సైడుకాలువకు టైల్స్ పనులు

## నాణ్యతలెని పనులతో నిధులు కొలగొడుతున్నకాంట్రాక్టర్లు , కుండపోతర్షానికి కొట్టుకు పోయిన పనులు



తాడ్వాయిప్రభాతవార్త( మే 30)

ఎక్కడొ మారుమూల గ్రామం కాదు మండలకేంద్రమైన తాడ్వాయిలో నాణ్యతలేని, నాసిరకం పనులు చేస్తున్నారు. సైడుకాలువ పైనటైల్స్ పనులుచేస్తున్నారు. హైవేరోడ్డు కు ఇరువైపుల టైల్స్ పనులు చేస్తున్నారు చేసినరోజె వర్షానికీ,గాలిదుమారానికి అగ్రికల్చర్ ఆపీసు ఎదుట పగిలికూలాయి ఈపనులను పక్కనేగల వ్యాపారులు చూసి ఇవేంపనులు వేసినరోజె కూలాయి నాణ్యతలేకుండా చేశారని నీలథీసి గొడవపెట్టారు ఆపనులని తాత్కానికంగా నిలిపివేసి కొత్తటైల్స్ నుశుక్రవారం వేయించారు. ఇదిలా ఉండగా టయిల్స్ వేసెప్రాంతంలో గ్రామపంచాయితీ కార్యాలయం ఎదురుగా నాణ్యమైన ఎర్రమట్టి పోస్తూ నల్లమట్టికలవగా చదునుచేశారు ఇదేమిటి నల్లమట్టి ఎర్రమట్టికలసిన మట్టినే టయిల్స్ కిందపోసి చదూనుచేస్తున్నారని ప్రశ్నారు మాకు ఇదేమట్టిలభించింది. మేము ఇదేపోస్తాము మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండని గుమస్తా అన్నాడు, ఎక్కడొ మారుమూల ప్రాంతమయితె ఎవరుపట్టించుకోరు కాని ఏకంగా తాడ్వాయి మండలకేంద్రంలొ చేపట్టేపనులు నాణ్యతలేవు, పనులకు శఠగోపం పెట్టికోట్లాది రూపాయలను దుర్వినియెగం చేస్తున్నారని ఆరోపించారు. కనీసం సంబందిత శాఖ అదికారులు కూడవచ్చి పరశీలించక పోవడం ఎంతనిర్లక్షమో తెలుస్తుందంటున్నారు కోట్లాదిరూపాయలు దుర్వినియెగం చేస్తున్నారు. ఈపనులు ఇలా ఉండగా రోడ్డవతల వైపున విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వద్దనుంచి ఆశ్రమస్కూల్ దాకా గతనెలలొ వేసిన టైల్స్, ఇసుక కొట్టుక పోయింది. వర్షానికి కొట్టుకుపోయిన ఆపనులను ఇప్పటికి సరిచేయలేదు. పనులన్నీ అతుకుల బొంతనుతలపిస్తున్నాయని స్తానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ..

**హైవే డి ఈ వివరణ :**పనులుమంచిగా చేస్తేనే బిల్లులు ఇచ్చేదని హైవే డి ఈ వెంటేశ్వర్లు అన్నారు. తాడ్వాయిలో చేస్తున్న హైవేరోడ్డుకు పక్కన టైల్స్ పనులపై ప్రభాతవార్త పోన్ లొ హైవే డి ఈ ని సంప్రదించి వివరణ కోరగా స్తానికులు పనులు బాగాచేస్తలేరని గుమస్తాను నిలదీశారు 5 ఏండ్లదాకా కాంట్రాక్టర్ దే బాద్యత అన్నారు. నాణ్యతలేకపోతె వాల్లదేబాద్యత అన్నారు బిల్లులు నిలిపివేస్తామన్నారు. అంతెకాకుండా మైనర్ రిపోర్టు కూడ వాల్లె చేయాలె ని తెలిపారు. కోట్టుకపోయిన పనులను మల్లీచేయించుతామని తెలిపారు,

ములుగు వార్త

## దేశం కోసం కాకుండా కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ మెప్పుకోసం తిరంగా ర్యాలీ తీసినట్టు ఉన్నది

ములుగు, మే 30, ప్రభాతవార్త :



డా జాడి రామరాజు నేత మే 30 శుక్రవారం రోజున ములుగు బీజేపీ జిల్లా కార్యాలయం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని విజయంతం అయినందుకు దేశం మొత్తం పార్టీలకు అతీతంగా ఒక్కటే అని తియ్యవలసిన తిరంగా ర్యాలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాకిస్తాన్ ఉగ్రవాదుల మెప్పుకోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని తిట్టడం కోసం కొన్ని వర్గాల మెప్పుకోసం తిరంగా ర్యాలీ తీసినట్టు ఉన్నధాని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎక్కడ ఉగ్రవాదులు బాంబులు పెట్టి ప్రజలను క్షత గాత్రులను చేశారో భారత దేశ ప్రజలకు తెలంగాణ ప్రజలకు తెలుసాని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వ అయం లోనే చైనా కు భూమి అప్పగించారాని కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించింది కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకొని మాట్లాడితే బాగుంటాదాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం కలిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పొంచించి చిక్కులను ఉచకొత కోచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు. అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వార్గాల ప్రజలను ఉచితహామీల తో ఆకర్షణకు గురించేస్తూ గెలిసిన తర్వాత పక్కదేశం గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ భారత దేశం లో కానీ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రజలు మేధావులు ఉన్నంత ఉదయవంతులకు అవసరమా అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### ఇప్పటివరకు 74212 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది

### రైతులెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు

### ములుగు జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్

ములుగు, మే 30, ప్రభాతవార్త :




రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ములుగు జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైసల్ హుస్సేన్ తెలిపారు. ఈ సీజన్లో ఇప్పటివరకు 74212 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్లో ఈరోజుకు కేవలం 31306 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే తీసుకోగా, ఈ సీజన్లో దానికి రెండు రెట్లు ధాన్యం సేకరించామని ఆయన తెలిపారు. ఈ రబీ సీజన్లో అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ల నుండి సీఎంఆర్ ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి మిల్లర్లకు పంపించినట్లు ఆయన తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఇబ్బంది లేకుండా మిల్లర్లు తీసుకునేలా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో సుమారు 150 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులు తెచ్చిన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించామని, మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా, డిప్యూటీ తాసిల్దార్ ఎప్పటికప్పుడు మిల్లర్లకు పంపించి తనిఖీ నిర్వహిస్తూ ధాన్యం దించుకునేలా చేసినట్లు ఆయన వివరించారు.

## ములుగు మున్సిపల్ కమిషనర్ గా సంపత్

## కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్

ములుగు, మే 30, ప్రభాతవార్త :



ములుగు మున్సిపల్ కమిషనర్ గా జె. సంపత్ నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం అతన్ని ములుగు కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు అందుకున్న మున్సిపల్ కమిషనర్ సంపత్ శుక్రవారం విధుల్లో చేరారు. అనంతరం ఆయన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్గా పనిచేసి ప్రమోషన్ పొందిన సంపత్ ములుగు మున్సిపల్ కమిషనర్ గా నియమితులయ్యారు.

## రాయబంధంలో గాయాలతో మహిళా మావోయిస్టు

### మోకాలికి బుల్లెట్ గాయంతో కట్టు



ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాయబంధం గోత్తికొయగూడెంలో బుల్లెట్ గాయాలయ్యి మోకాలికి కట్టుతో ఉన్న మహిళా మావోయిస్టు రహస్యంగా తలదాచుకుందున్న విషయం సోషల్ మీడియాలో హోరెత్తింది. మహిళ మావోయిస్టు చిట్టికి ఎడమ కాలిలో బుల్లెట్ తగలడంతో వాజేడు మండలం కొంగాల అటవీ ప్రాంతంలోని చెట్టు వద్ద సేద తీరుతుండగా కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు పట్టుబడినట్లు వినిపిస్తోంది. ఈ నెల 8వ తేదీన పోలీసులకు, మావోయిస్టులకు ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం,ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దులోని కర్రెగుట్టల సమీపంలో ఎదురు కాల్పులు జరిగిన విషయం పాఠకులకు విధితమే.ఈ ఘటనలో సీపీఐ మావోయిస్టు పార్టీతెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి,తెలంగాణ మిలిటరీ చీఫ్ బడే చోక్కరావు అలియాస్ దామోదర్ దళంలో మొదటి అంచ రక్షణ వ్యవస్థలో పనిచేస్తున్న మహిళ మావోయిస్టు మడకం చిట్టి(19) అలియాస్ కీడో పోలీసులకు బుల్లట్ గాయాలతో పట్టుబడినట్లు సమాచారం.ఈ ఎదురు కాల్పుల్లో దామోదర్ మొదటి అంచ రక్షణ దళంలో పనిచేస్తున్న మహిళ మావోయిస్టు చిట్టికి ఎడమ కాలుకు బుల్లెట్ గాయం తగిలి పోలీసులకు పట్టుబడగా పోలీసులు అమెను అదుపులోకి తీసుకోని ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాయబంధం గోత్తికొయగూడెంలో రహస్యంగా ఉంచి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారనే పుకార్లు వినబడుతున్నాయి.బడే దామోదర్ దళంలో మొదటి అంచన రక్షణ దళంలో పనిచేస్తున్న కీలక సభ్యురాలైన చిట్టికి పోలీసులు గోత్తి కోయ గూడెంలో ఉంచి రహస్యంగా చికిత్స అందించడం వెనుక పోలీసుల వ్యూహం అర్థం అవుతుంది. బడే చోక్కరావు అలియాస్ దామోదర్ రక్షణ దళంలో పనిచేస్తున్న కీలక సభ్యురాలు చిట్టికి మావోయిస్టు కార్యకలపాలకు సంభందించిన కీలక సమాచారం సేకరుంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో చిట్టికి వైద్యం అందించి అరోగ్యం కుదటపడిన తర్వాత ఆమె నుండి మావోయిస్టు పార్టీ కార్యకలపాలకు సంభందించిన కీలక సమాచారాన్ని సేకరించడమే పోలీసుల లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించి అధికారికంగా పోలీసు వర్గాల నుండి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు.ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా దామోర గ్రామానికి చెందిన మడకం మాయ, అడిమి దంపతుల కుమార్తె మావోయిస్టు చిట్టీ అలియాస్ కీడో అని సమాచారం.2022లో మావోయిస్టు భావాజాలానికి ఆకర్షితురాలై మావోయిస్టు దళంలో చేరినట్లు తెలుస్తోంది.పార్టీ కార్యకలపాల్లో చురుకుగా పాల్గొనడంతో పార్టీ మావోయిస్టు నేత దామోదర్ రక్షణ దళంలోని మొదటి అంచె భద్రత కమిటీ సభ్యురాలుగా నియమించినట్లు సమాచారం.

## టీ.జేఎఫ్ జర్నలిస్ట్ రజతోత్సవ సిల్వర్ జూబ్లీ సంబరాలను విజయవంతం చేయాలి

ములుగు, మే 29, ప్రభాతవార్త :



ఈ నెల 31వ తేదిన హైద్రాబాద్లోని నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ అడి టోరియల్ లో జరిగే తెలంగాణ జర్నలిస్ట్ స్టేట్ ఫోరం(టీజేఎఫ్) ఆధ్వర్యం లో నిర్వహించే రజతోత్సవ వేడుకల ను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో టీయు డబ్ల్యూజే(హెచ్ 143) జర్నలిస్టు యూనియన్ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బాధిత మహిళలు మనోధైర్యంతో ఉండాలి

ములుగు, మే 30, ప్రభాతవార్త :

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ని సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ, వేధింపులకు గురై వ్యక్తి గత సమస్యలతో సఖి కేంద్రానికి వచ్చే మహిళలను మరియు బాలికలను న్యాయ పరమైన సూచనలు ఇస్తు బాధితులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, న్యాయ , వైద్య పరమైన సహకారం అందించాలని అన్నారు.అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, పోక్సో చట్టాల గురించి క్లుప్తంగా వివరించి,ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏ జి పి బాలుగు చంద్రయ్య,డి సి పి ఓ ఓంకార్,సైకాలాజిస్ట్ పి. కిరణ్ కుమార్, డాక్టర్ డి.నమ్రత, పి. కృష్ణవేణి, టీ. సంధ్య, నరేష్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

### టమాటా ట్రేల మాటున అక్రమంగా

# పశువులను తరలిస్తున్న ముట గుట్టు రట్టు

**చిన్నబోయినపల్లి పోలీసుల ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద చౌకచక్యంగా పట్టుకున్న పోలీసులు.**

**ప్రత్యేక చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్.**

**256 పశువుల ను రక్షించిన పోలీస్ యంత్రాంగం.**

*ఏటూరునాగారం రూరల్,మే 30, ప్రభాత వార్త :*

గుట్టు చప్పుడు కాకుండా టమాటా ట్రేల మాటున అక్రమంగా పశువులను తరలిస్తున్న మూట గుట్టు రట్టు చేసిన ఏటూరునాగారం స్థానిక పోలీసులు.మండలంలోని చిన్నబోయినపల్లి పోలీసుల ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం చాకచక్యంగా పోలీసులు పట్టుకోవడం జరిగింది.ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోనీ ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో 256 మూగజీవాలు కబేలాలకు తరలిస్తుండగా వాటిని రక్షి ంచి నిందితులపై కేసులను నమోదు చేసి పశువులను భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గోశాలకు



తరలించడం జరిగిందిని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు.13 పశువులు, 4 ఆవులు అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వ్యాన్ నెంబర్ టిఎస్ 0 5 యు ఎఫ్ గల డ్రైవర్ పేరుమల్ల లక్ష్మణ్ తండ్రి గురువయ్య వయస్సు 32 కులము ఎస్సీ మాదిగ వృత్తి డ్రైవర్ గ్రామం చేనుపల్లి అనంతగిరి సూర్యాపేట (డిసిఎం ఓనర్ పేరు సెట్టూరి రామకృష్ణ) పట్టుకొని కేసు నమోదు చేసి గోవులను గోశాలకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రత్యేక చెక్ పోస్ట్ పనితీరు సిబ్బంది విధి నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. చెక్ పోస్ట్ సరిహద్దు దాటి ఎలాంటి అక్రమ రవాణా చేసిన ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెట్టి అక్రమాలకు చెక్ పెట్టడం జరుగుతుందని, ప్రతి వాహనం పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పంపించడం జరుగుతుందన్నారు. ఈమధ్య కాలంలో పోలీసుల కళ్ళుగప్పి గో అక్రమ రవాణా జోరుగా సాగుతోందిని ప్రచారం జరగడంతో ప్రత్యేకంగా దృష్టి సారించిన పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై చర్ల కేంద్రంగా గో అక్రమ రవాణా జరుగుతూ హైదరాబాద్ కబేలాలకు మూగజీవాలను తరలించి గో మాఫీయా ముఠా సొమ్ము చేసుకుంటుందని నమ్మదగిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీస్ యంత్రాంగం మూగ జీవాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. పశువుఅక్రమ రవాణా, అక్రమ దందాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుకున్న మూగ జీవాలను భూపాలపల్లి జిల్లాలోని గోశాలకు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీమేడారం వస్తేనే రోడ్లకు మరమ్మత్తులా,,?!!

**రోడ్లపై గుంతలు పడివాహన దారులు అవస్థలు,**

**మినిజాతరకు చేసిన మరమ్మ త్తులు తూ తు మంత్రమే**

**ఆద మరుస్తె వాహనాలు గుం త ల్లో పడాల్సిందే ,**

**గద్దెలనుంచి జంపన్నవాగుకు వెల్లే ప్రదానరోడ్డే,**

*తాడ్వాయిప్రభాతవార్త (మే 30 )*

మళ్లీ మేడారం వస్తేనే అంతర్గత రోడ్లమరమ్మత్తులా ? అని భక్తులు అదిచారులను ప్రశ్నిస్తున్నారు. ప్రతీరోజు వేలాదిమంది దేవలను దర్శి ంచుకునేందుకు పొరుగురాష్టాలు ,దేశ,విదేశాలకు చెందిన భక్తులు మేడారం సందర్శి స్తున్నారు. వరంగల్, హైద్రాబాద్ నగరాలనుంచి, చత్తీష్ గడ్ ,మహరాష్ట్ర, మద్యప్రదేశ్ ఓడిశా నుంచి వాహనాలలో వచ్చిరెండురోజుల పాటు విడిదిచేసి వెల్లతున్నారు. ఈగుంతలు పడినరోడ్డు పై వెల్లుతు వాహనాలు గుంతల్లో పడుతున్నాయని భక్తులు అంతున్నారు. పెద్ద పెద్ద గంతలు పడి ప్రమాదకరంగా ఉన్నాయంటున్నారు. ఫిబ్రవరిలో జరిగిన మినిజాతర లో అంతర్గత రోడ్లను ప్యాచ్ వర్కుల పనులు అధికారులు చేయించారు అప్పుడే గుంతలు పడటం ఏమిటీ ? అని అధికారులు అంటున్నారు. పనులుచేపట్టిన కాంట్రాక్టర్ పనులను తూ తు మంత్రంగా చేసిచేతులు దులుపుకున్నారనే ఆరోపనలు వస్తున్నాయి. మేడారంలోని ఐటిడి ఏ క్యాంపు కార్యాలయం దాటిన తర్వాత రెడ్డిగూడెం వెల్లె క్రాస్ ,ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద, ఆర్టీసి వైజంక్షన్ నుంచి జి పి కి వెల్లెరోడ్డ్ కు అక్కడక్కడ గుంతలు పడ్డాయి అదికారులు సందర్శి ంచి రోడ్ పై పడిన గుంతలను పూడ్చాలని భక్తులు కోరుతున్నారు మళ్లీ మహజాతర రానేవస్తుందని ఇంకారోడ్లపనులు అంతేసంగతులా? అనేవిదంగా ఉంటున్నాయంటున్నారు. వారం కిందటే జిల్లాకలెక్టర్ మహజాతర రాకముందె పనులపై దృష్టిపెట్టాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు.



# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడెకల అశోక్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



మండలంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణతో కలిసి బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి ( 16) లక్షల( 56) వేల రూపాయలను చెక్కులను గురువారం పంపిణీ చేశారు. చల్వాయి,బుస్సా పూర్, లక్ష్మీ ృపురం, గాంధీనగర్, కర్లపల్లి, పసర, రాఘవపట్నం, మెద్దులగూడెం, సోముల గడ్డ, దుంపిల్ల గూడెం గ్రామాలకు చెందిన అనారోగ్యాలకు గురైన బాధితులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 16 లక్షల 56 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు,

# నిందితుడి కోసం పోలీసులు గాలింపు

*మంగపేట మే 30, ప్రభాతవార్త.*



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిరాంపూరీ రాజేష్ (ఎంపురం రాజేష్) కమలాపురం 2018. సంవత్స రానికి సంబంధించిన కేసు లో కేసు లో నిందితుడిగా ఉండి ములుగు కోర్టు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు ఇతన్నీ పట్టుకోవడం కోసం మంగపేట పోలీసులు వెతుకుతున్నారని ఎస్ఐ సూరి తెలిపారు. నిందితుని ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఆచూకీ తెలిసిన వారు మంగపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారికి పారితోషికం ఇస్తామన్నారు. 8712670092,8712670093కి తెలపగలన్నారు.

# ఏటూరునాగారం వార్త

# పోగొట్టుకున్న చరవాణి లు అప్పగింత

**తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**సిఈఐఆర్ యాప్ ను స్వద్వినియోగం చేసుకోవాలి.**

*ఏటూరునాగారం రూరల్మే 30, ప్రభాత వార్త :*



పోగొట్టుకున్న చరవాణి లు శుక్రవారం స్థానిక ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ బాధితులకు అప్పగించడం జరిగింది. మొబైల్ ఫోన్లు ఉపయోగించడంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిఈఐఆర్ యాప్ ను స్వద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ యాప్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు.రామన్నగూడెం గ్రామానికి చెందిన పళ్ళ సృజన్, నామ సత్యనారాయణ, ఏటూరు నాగారం, చిన్న బోయినపల్లి కు చెందిన తుమ్మ నర్సిరెడ్డి, భూటారంకు చెందిన యాలం శ్రీను. లకు వారి యొక్క మొబైల్ ఫోన్లను అందించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు.సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) భారతదేశంలోని టెలికమ్యూనికేషన్ మరియు పౌర రక్షణ సంబంధిత వ్యవస్థలలో ముఖ్యమైన భాగాలు. ఇవి ప్రధానంగా మొబైల్ ఫోన్ల భద్రత మరియు మానవుల ఆస్తుల పరిరక్షణకు ఉపయోగపడతాయి.1. సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్):సిఈఐఆర్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక కేంద్ర డేటాబేస్. ఇది దేశవ్యాప్తంగా ఉన్న మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నంబర్లను ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుంది.ఉపయోగాలు వివరించారు తప్పుడు/చోరీ చేసిన మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయడం – ఎవరో మీ ఫోన్ చోరీ చేస్తే, మీరు సిఈఐఆర్ వెబ్సైట్ ద్వారా మీ ఫోన్ను బ్లాక్ చేయొచ్చు. అప్పుడు ఆ ఫోన్ను ఎవరూ ఉపయోగించలేరు, సిమ్ మారిన ట్రాక్ చేయవచ్చు.చోరీ చేసిన ఫోన్ యొక్క ట్రాకింగ్ – పోలీసులకు, టెలికం ప్రొవైడర్లకు సహకారం అందించి ఫోన్ను ట్రాక్ చేయవచ్చు.ఐఎంఇఐ క్లోనింగ్ నిరోధం – నకిలీ ఐఎంఈఐ లతో కూడిన ఫోన్లను గుర్తించి అరికట్టేందుకు సహాయపడుతుంది.మొబైల్ పరిశ్రమకు భద్రతా మద్దతు – సిఈఐఆర్ మొబైల్ తయారీదారులకు, టెలికం ఆపరేటర్లకు ఒక కేంద్రీకృత నిబంధన వ్యవస్థను అందిస్తుంది.

# రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

*ఏటూరునాగారం రూరల్,మే 30, ప్రభాత వార్త :*



11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఏటూరు నాగారం మండలం కేంద్రం, రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాల నుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. మండలంలోని శంకరాజుపల్లి, రొయ్యూరు గ్రామాలకు చెందిన ఈ క్రీడాకారులు గతంలో ములుగు లో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి చేరుకున్నారని కోచ్ పర్వతాల కుమారస్వామి శుక్రవారం తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు గుండెల మని తేజ యాదవ్, లక్ష్మీ ృ ప్రసన్న, తాండ్ర అజయ్, తాండ్ర గౌతమ్ లు జూన్ 1వ తేదీన హైదరాబాదులోని జింఖానా స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కాగా, రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను రొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ అల్లంల చంటి యాదవ్, గ్రామ పెద్దలు గుండెల కుమార్ యాదవ్, తాండ్ర రామ్మూర్తి తో పాటు గ్రామస్తులు అభినందించి, శాలువాలతో సత్కరించారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటాలని ఆకాంక్షి ంచారు.

# కట్టుకు మోక్షం ఎప్పుడో..?

**గండిపడి ఏడాదైనా**

**పట్టించుకోని అధికారులు**

**ఈ ఏడాదైనా పంటలకు**

**నీరందేనా..!**



చిన్నగూడూరు,మే 29,(ప్రభాతవార్త)

గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, కాలువలు తెగి ఏడారిని తలపించాయి. సంవత్సర కాలం గడిచినా మరమత్తులు చేపట్టకపోవడంతో అన్నదాతలో గుబులు పుట్టిస్తుంది. వివరాల్లోకి వెళితే చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన పెద్దచెరువు అనగానే గుర్తొచ్చేది తుమ్మిడిచెరువు. ఈ చెరువుకు కాకతీయుల కాలంలో నిర్మించబడిన గొలుసుకట్టు చెరువుల ద్వారా వరద నీరు వచ్చి చేరడంతో చెరువు నిండుతుంది. ఈ చెరువుకు కేవులతండా, హజారియా తండాల సమీపంలో కట్టు నిర్మించగా కట్టులోకి వచ్చిన వరదనీరు సొటకుంట కాలువ ద్వారా తుమ్మిడిచెరువు నిండుతుంది. కాని గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కట్టుకు భారీ గండి పడడంతో చెరువుకు రావాల్సిన వరదనీరు మొత్తం వాగులోపడి వెళ్లిపోయింది. దీంతో చెరువులో రేగడి తేలి ఏడారిని తలపిస్తుంది. ఈ చెరువు నిండితేనే గ్రామానికి ప్రధాన చెరువులైన శక్తిచెరువు, రెడ్డిచెరువులకు అలుగు వరద వెళ్లి ఆ చెరువులు నిండుతాయి. లేనియెడల ఆ చెరువులు కూడా ఏడారిని తలపిస్తాయి. కట్టుకాలువకు పడిన గండిని పూడ్చకపోతే ఎంత వరద వచ్చినా ఆ చెరువు నిండదు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ ఇప్పటికైనా కట్టుకాలువకు పడిన గండిని పూడ్చి రావాల్సిన వరదను కాపాడి చెరువులను నింపాలని అన్నదాతలు, గ్రామస్థులు వేడుకుంటున్నారు. ఈ గొలుసుకట్టు చెరువు ద్వారా దాదాపు 2500ఏకరాల వరకు భూమి సాగులోకి వస్తుందని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతి నిధులు కట్టుకాలువకు పడిన గండిని పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

**చిన్నగూడూరు రైతు: బొల్లు రాములు**



మా గ్రామం కోసం అనేక ఏళ్ల కిందట దొరలు ఈ కట్టుకాలువను నిర్మించారు. ఈ కట్టు ద్వారా గ్రామానికి చెందిన చెరువులకు వరద నీరు వచ్చి చెరువులు నిండుతాయి. గతేదాది కురిసిన భారీ వర్షాలకు కట్టుకు గండి పడడంతో ఏడారిని తలపిస్తుందని వెంటనే గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.



## ఛలో ఖమ్మం సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, మే 30, (ప్రభాతవార్త)

ఛలో ఖమ్మం సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలోని మదన్నపేట రోడ్‌లోని సేవాలాల్ మహరాజ్ మందిర ప్రాంగణంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఛలో ఖమ్మం కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లంబాడి బాష గోరబోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని 10శాతం గిరిజన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని ఎస్టీల రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 7.5శాతం నుండి 14శాతం పెంచాలని తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలని గిరిజనులు సాగుచేస్తున్న పోడుభూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పోడు భూములకు పట్టాలు మరియు లావని భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జీవో ఎంఎస్ నెంబర్ 18, తేదీ 16.7.24 ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారా ఏజెన్సి ప్రాంతంలో 100శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. గిరిజ ప్రజలు విద్యార్థులు మేధావులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై ఖమ్మం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ నాయక్, మోహన్ నాయక్, ఉద్యోగ సంఘాల గౌరవ అధ్యక్షులు గుగులోతు శీను నాయక్, ఖానాపూర్ మండలం గిరిజన ఉద్యోగ సంఘాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, మే 30, (ప్రభాతవార్త)



ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓకి డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని రోజురోజుకు బడ్జెట్లో నిధులు కోత విధించి పనులను తగ్గిస్తున్నారని గ్రామీణ ప్రాంతంలో రోజురోజుకు పని దినాలు తరిగిపోతున్న ఈ సందర్భంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని శరణ్యమని కానీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా ఎత్తివేసే చర్యలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. 100రోజుల పనిని కుదించి సంవత్సరానికి 30రోజులు కూడా సక్రమంగా చూపించడం లేదని పనులను గుర్తించడంలో అన్ని గ్రూపులకు పనులు చూపించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అధికార యంత్రాంగ నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ కూలీలందరికీ పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నమ్మిన స్వామి, ఉపాధ్యక్షులు బొళ్ల సాంబయ్య, పుచ్చకాయల నరసింహరెడ్డి, ఇస్లావత్ రవి, పెండ్యాల సారయ్య, బస్కే మొగిలి, నీరటి బాల కొమురు, జన్ను అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయాలి

నర్సంపేట, మే 30, (ప్రభాతవార్త)



ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం రైతు భరోసా సమస్యల మీద జూన్ 9వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయరపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎడల నిర్లక్ష్య ధోనితో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తన పద్దతి మార్చుకొని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారికి కూడా రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, కొలువుల శివ, హన్మకొండ సంజీవ, పస్తం ఎల్లయ్య, గణిపాక ప్రశాంత్, గట్ల నరసింహరాములు, జగన్నాథం కార్తీక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఐకానిక్ అవార్డు అందుకున్న సుదర్శన్

దుగ్గొండి, మే 30, (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన బొటికె సుదర్శన్ ఎన్టీఆర్ ఐకానిక్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న సర్వమాలిక కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా బొటికె సుదర్శన్‌కు ఎన్టీఆర్ ఐకానిక్ అచీవ్‌మెంట్ 2025 అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు తుమ్మలపల్లి నాగేశ్వర్‌రావు తనయుడు తుమ్మలపల్లి యుగేందర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుండి ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాగా ఉగాధి పురస్కార్ నంది అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. విశాఖపట్నంలోని డాలి ఫంక్షన్‌హాల్‌లో నరిన్‌తేజ్ సినీహిరో మహేష్‌యాదవ్ పబ్లిక్ ఫైటర్ చేతుల మీదుగా ఉగాధి పురస్కార్ నంది అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. కాగా కరీంనగర్‌లో ఇటీవల జరిగిన వెంకట్ మ్యూజికల్ తరువున ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బెస్ట్ ఫిమేల్ అవార్డు ఏపీలో విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు. చిన్న తనం నుండి సుదర్శన్ ఫిమెయిల్ వాయిస్‌లో పాటలు పాడటం అలవాటు చేసుకున్నారన్నారు. 2025లో ఈ అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. స్నేహితులు, బందుమిత్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ములుగు, మే 30, (ప్రభాతవార్త :

పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులకు పంట రుణాలు సమయానికి, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలు వ్యవసాయం, తదితర రంగాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటాయి. అలాంటి వారికి రుణాలు ఎంతగానో అవసరం.. బ్యాంకుల ద్వారా మంజూరు కాకుంటే అధిక వడ్డీకి బయట అప్పుచేసి పెట్టుబడి పెడితే కష్టార్జితం మొత్తం అప్పులకు కట్టే వడ్డీకే సరిపోతుందని, రాజీవ్ యువ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయ దానికి బ్యాంక్ శాఖలు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు తెరవాలని, డెబిట్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంపత్ రావు అదనపు జెసి గోమతి మేడమ్ ప్రతినిధి, చంద్రశేఖర్ సుబ్బారావు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్యాంకర్స్, తదితరులున్నారు.



# ఈనెల 3 నుండి భూభారతి గ్రామసభలు నిర్వహించండి. ..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.

*వరంగల్ కలెక్టరేట్ మే 30 ప్రభాతవార్త:*

ఈనెల 3 నుండి భూభారతి గ్రామసభలు నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్స్ మంజూరి పై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూభారతి పథకం లో జూన్ 3 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించుటలో నిరంతర కృషి కృషి చేయాలని, నిబంధతతో రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించనైనది. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు. జిల్లా ఇంచార్జ మంత్రివర్యులు గౌరవశ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిచే ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక శాసనసభ్యులు ఆమోదంతో తక్షణమే పంపిణీ చేయాలని, ఇంకాను పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జూన్ 6 వరకు అందించుటకు సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తుంది నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక అయిన వారికి జూన్ 2న రెండు మంజూరు పత్రాలు చేయడం జరుగుతుందని దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ గారిని ఆదేశించారు. రేషన్ కార్డ్ మంజూరి లో భాగంగా ప్రజా పాలన కౌంటర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల తాసిల్దార్ల ద్వారా ఎంక్వయిరీ చేసి అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబంధిత శాఖల అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపి వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చినటు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలీ.......

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు.....

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ నిమ్మల మనోహర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలో ఒకటి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగిందనీ, అలాగే తెలంగాణ ఉద్యమకారులకు కమిటీని ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా డిమాండ్స్ తో కూడిన లెటర్ ప్యాడ్ ను. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఇవ్వడం జరిగిందని తరువాత గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇస్తామని అన్నారు వారి డిమాండ్ ఈ విధంగా ఉన్నాయి :1) గుర్తింపు కార్డులు జారీ చేయాలి, 2) తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి 3) తెలంగాణ సాంస్కృతిక విభాగంలో 1000 ఉద్యోగాలు కల్పించాలి, 4) తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్ కల్పించాలి, 5) తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత రైల్వే ,బస్సు ,పాస్ సౌకర్యం కల్పించాలి , తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు న్యాయం చెయ్యాలని మీడియా ప్రతినిధులకు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తమ వైఖరిని ప్రకటించాలనిఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల పోరం నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జూపాక శ్రీనివాస్, పుట్ట ప్రతాప్ ,మర్రి అమరేందర్, చదిరం రాధమ్మ ,చదిరం ఎల్లమ్మ, పల్లె సమ్మక్క, ముద్ర కోళ్ల శాంతమ్మ ,పోతుర బోయిన వజ్రమ్మ, గుగులోతు కమలాబాయి, తదితరులు పాల్గొన్నారు.....



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .......

### సిఐ పులి రమేష్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో గ్రామానికి వెళ్లిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ గ్రామస్తులతో ఈ సందర్భంగా మాట్లాడారు సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ గేములు బ్యాంకు ఖాతాల గురించి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ కాల్ వస్తే వివరాలు చెప్పకూడదని వాహనదారులు రాత్రి వేళలో వాహనాలను జాగ్రత్తగా భద్రపరు చుకోవాలని అవసరమైతే సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు యువత మత్తు పానీయాలకు గుడుంబా గంజాయి లాంటివి దూరంగా ఉంచాలని వారిపట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అబ్జర్వేషన్ లో పిల్లలపై ఉంచాలని పాఠశాలలకు కాలేజీలకు వెళ్లేటప్పుడు పిల్లలను గుర్తించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువతీ యువకులు పాల్గొన్నారు.....






## మెడికవర్ హాస్పటల్లో విజయవంతమైన ఓఆర్ఐఎఫ్ రిబ్ ఫిక్సేషన్ శస్త్రచికిత్స.

*వరంగల్ కలెక్టరేట్ మే 30 ప్రభాతవార్త:*

మెడికేర్ ఆసుపత్రిలో ఓ అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతమైనట్లు ఆసుపత్రి ప్రముఖ వైద్యులు తెలిపారు. శుక్రవారం లింగమూర్తి అనే రోగి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఛాతీ భాగానికి బలమైన దెబ్బలు




తగిలాయి. ఎడమవైపు పలు రిబ్స్ విరిగి తమ స్థానాలను కోల్పోవడం (మల్టిపుల్ డిస్ప్లేస్డ్ రిబ్ ఫ్రాక్చర్స్) వల్ల రోగి శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటూ ఆక్సిజన్ తో ఆధారపడుతున్నాడు. ఈ సందర్భంలో, మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ వాస్కులర్ సర్జన్ డా. అల్లాడి సృజన్ మరియు అనస్థీషియా డా. వాసు గార్ల నేతృత్వంలో వైద్య బృందం అత్యాధునిక "వీళినీ రిబ్ ఫిక్సేషన్" శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఇది వరంగల్ నగరంలో ఇలాంటి తరహా శస్త్రచికిత్సగా తొలిసారిగా చేశారు. ఈ ప్రక్రియ ద్వారా విరిగిన రిబ్స్‌ను స్థిరపరిచి, రోగిని ఆక్సిజన్ అవసరం నుంచి బయటపడేలా చేశారు. ఈ విధానం వల్ల రోగులు వేగంగా కోలుకుని, తక్కువ సమయంలోనే తమ సాధారణ జీవితానికి మరియు పనులకు తిరిగి మళ్లగలుగుతారు.

## అదనపు డీసీపీగా రాయల ప్రభాకర్ రావు

*వరంగల్ క్రైం మే 30 ప్రభాతవా*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీగా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేశారు.

## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం తెలంగాణ హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మినారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హైకోర్టు జడ్జికి జిల్లా జడ్జి పూలబొకే అందించారు. అనంతరం ఆలయంలోకి చేరుకున్న జడ్జి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.




## జిల్లాలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీందర్‌నాయక్**

*జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :*




సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదేవిధంగా ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ఫీవర్ సర్వేలు ఆశాలు, ఏఎన్‌ఎంల ద్వారా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీందర్‌నాయక్ సూచించారు. జనగామ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంను హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.బి.రవీందర్‌నాయక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారితోపాటు ప్రోగ్రాం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలను సమీక్షించారు. ఈసందర్భంగా టి.బి కార్యక్రమం గురించి సమీక్ష నిర్వహించి నోటిఫికేషన్‌లను పెంచాలని సూచిచారు. అలాగే జిల్లాను అన్ని ప్రోగ్రాంలలో మొదటి స్థానములో ఉంచాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ఫీవర్ సర్వేలు ఆశాలు, ఏఎన్‌ఎంల ద్వారా నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారితోపాటు ప్రోగ్రాం అధికారులు తరచుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అలాగే సబ్ సెంటర్‌లను సందర్శించి తగు సూచనలను క్రిందిస్థాయి వారికి ఇస్తూ జిల్లాను మంచి స్థానములో ఉంచాలని సూచించారు.

## పౌరహక్కులకు భంగం కల్పిస్తే చర్యలు తప్పవు

**- తహసీల్దార్ రామానుజాచార్యులు**

*నర్మెట, మే30 ప్రభాతవార్త:*

పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కు భంగం కలగజేసే చర్యలు తప్పవని తాసిల్దార్ కెవి రామానుజాచార్యులు అన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు అంటరానితనం నిర్మూలన పారిశుధ్య నిర్వహణ విద్యుత్ తాగునీటి సరఫరా మౌలిక వసతుల కల్పనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీ కురికాల వేణు, ఎమ్మార్ఐ సింగారము సాయిబాబా, ఎంఈఓ మాడిపల్లి ఐలయ్య, ఏపీవో మిల్కూరి రమాదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ట్రైన్ ఎస్సై బండారి శివ, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ ప్రజ్వల్, ఎస్ఎల్ఐ రాజయ్య, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 3న ఆలయహక్కుల బహిరంగ వేలంపాటలు

**- ఈవో చిందం వంశీ**

*బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ స్వయంభూ సిద్దేశ్వర స్వామి ఆలయంలో జూన్ 3న సీల్డ్ టెండర్ బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి చిందం వంశీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో భక్తులు సమర్పించిన టెంకాయలు పోగు చేసుకునే హక్కు వేలం పూజా సామాగ్రిని, అమ్ముకునే హక్కు వేలం, స్వామివారి ప్రసాదం పులిహోర, లడ్డు, తయారు చేసి విక్రయించుకునే హక్కువేలం, ఆలయంలో కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు వేలం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు తమ తలనీలాలు ఇవ్వడం,పై ఇట్టి తలనీలాలు పోగు చేసుకునే వారి హక్కు వేలం పాటలు నిర్వహించబడతాయని, ఈ వేలంకు డిపాజిట్ డీడీలు సకాలంలో చెల్లించి, జూన్ 3 మంగళవారం జరిగే వేలంపాటలో పాల్గొనాలని వెల్లడించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది , అర్చకులు , పలువురు పాల్గొన్నారు.

## పౌరులు తమ హక్కులు పొందాలి

*తరిగొప్పుల, మే30 ప్రభాతవార్త:*



సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహసిల్దార్ రామారావు అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ప్రతి నెలాఖరులో గ్రామాల్లో సివిల్స్ రైట్స్‌డే నిర్వహించి పౌరులు వారి హక్కులు పొందుతున్నారో లేదో చూసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నెల్లుట్ల జానకి, ఏఎస్సై రాజయ్య, ఎమ్మార్ఐ ఆంధ్రయ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త*



మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లిలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కట్టయ్యపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొంత కుమార్ తల్లి బొంత సమ్మక్క గురువారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్‌లు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరివెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, తూటి రమేష్, చెన్నారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, బొంత శ్రీనివాస్, బానోతు వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, ముత్యం భద్రయ్య, తేజావత్ భద్రు, మంకు కర్ణాకర్‌రెడ్డి, లక్క రాజు తదితరులు ఉన్నారు.

**-సీఎం సహాయనిధి చెక్కు పంపిణి....**

చెన్నారావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందించారు. యూత్ కాంగ్రెస్ గ్రామధ్యక్షుడు లక్కరాజు తల్లి లక్క కళమ్మ అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో వారి కుటుంబానికి రూ.60వేల చెక్కు మంజూరి అయింది. ఈ మేరకు మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెంతుల రమేష్, ప్రతాప్‌రెడ్డి, రవినాయక్, బాలునాయక్, గుగులోతు నాని, స్వామినాయక్, ఎండి.అయూం, భూపాల్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## రేపు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యపరీక్షలు

*బచ్చన్నపేట, మే30 ప్రభాతవార్త:*



బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట చౌరస్తా వద్ద బంగ్లాలో లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య పరీక్ష శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1(ఆదివారం) రోజున ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాన్ని బచ్చన్నపేట మండలంలో ఉన్న ప్రతి ఒక్క ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో న్యూరో,జనరల్, స్కిన్ ,యూరాలజిస్ట్ , నేత్ర వైద్యులు,గైనకాలజిస్ట్ , షుగర్, బిపి పిల్లలకు సంబంధించిన వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా వారికి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్ లవకుమార్‌రెడ్డి, కన్నా పరశురాములు, చందుపట్ల రవీందర్‌రెడ్డి, జయహరి, ప్రవీణ్ కుమార్, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, చర్ల శ్రీనివాస్‌రెడ్డి, బోడకుంటి మల్లయ్య, మూసిని రాజు, గోపాల్ రెడ్డిలు పాల్గొంటారని తెలియజేశారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సభకు జర్నలిస్టులు తరలిరావాలి

*బచ్చన్నపేట, మే30 ప్రభాతవార్త:*

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం టీజేఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని జలవిహార్లు నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు బచ్చన్నపేట మండలం జర్నలిస్టులు హాజరు కావాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తేలు కంటే మురళి, గౌరవ అధ్యక్షులు ముసినీ వీర గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసురెడ్డి కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం హెచ్ 143 ఏర్పడి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే సభకు పాత్రికేయులంతా కదిలి రావాలన్నారు. మాజీ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో సభ జరుగుతుందని వారు వెల్లడించారు. ఉదయం 10గంటలకే నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ ఆడిటోరియంలో సభ ప్రారంభమవుతుందని వారు వెల్లడించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గంట తిరుమల్ రెడ్డి, జంగిల్ బిక్షపతి, రెడ్డబోయిన హరికుమార్, తేలుకంటి శ్రీనివాస్, గర్నెపల్లి కరుణాకర్, పంబాల మల్లేశం, మల్యాల బా ల నరసయ్య, సందేల బాల సిద్ధులు, కోనేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

*లింగాలఘణపురం, మే30 ప్రభాతవార్త:*

లింగాలగణపురం మండలంలోని పలుఎరువుల, విత్తనాల దుకాణాలను ఏసీపి భీమ్‌శర్మ, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై శ్రవణ్ తోపాటు మండల వ్యవసాయ అధికారి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో రైతులు, దుకాణదారులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రశీదును, విత్తన సంచిని పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని, వెంటనే వ్యవసాయశాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు. బీజీ-3 కాటన్ కి భారత ప్రభుత్వం నుండి అనుమతి లేదని, ఎవరైనా గ్రామాలలో అమ్మినట్టు తెలిసినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ (జీఈఎసి) అనుమతి లేని, ఈ హెచ్‌టీ పత్తి పెద్ద ఎత్తున వాడటం వలన వాతావరణ కాలుష్యం పెరిగి, జీవవైవిద్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతిఒక్క డీలరు విత్తన నియంత్రణ చట్టం, 1983 ప్రకారం బిల్‌బుక్, స్టాక్ రిజిస్టర్ ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, లింగాల ఘనపూర్ మండలం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ పనిముట్లను సబ్సీడీపై అందించాలి

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

నకిలీ విత్తనాలను అరికట్టి రైతాంగానికి రైతాంగానికి ఎరువులు పురుగుమందులను వ్యవసాయ పనిముట్లను సబ్సీడీపై అందించాలిలని అఖిల భారత రైతుకుల సంఘం డిమాండ్ చేశారు. ఈ వర్షాకాల సీజన్ ప్రారంభంలో రైతులు తమకున్న వ్యవసాయ భూములను సదులు చేసుకొని విత్తనాలు నాటుబోతున్నటువంటి సందర్భంలో మార్కెట్లో నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ పోలీస్ శాఖలపైన ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం కూడా ఉంది అని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలభారత రైతు సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓకి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత




రైతుకుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతిలు మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సందర్భంలో రైతుల యొక్క అమాయకత్వాన్ని ఆశ్రగా చేసుకొని మార్కెట్లో విత్తనవ్యాపార వర్గాలు నకిలీ విత్తనాలు అమ్మినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని గత సందర్భాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అవసరం ఈరోజు రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారుల మీద ఉందని నిత్యం తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలు అమ్ముతున్నటువంటి వ్యాపార వర్గాలను వారి యొక్క లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతేకాకుండా ఈ వ్యవసాయ సీజన్‌కు ఒక నిర్థిష్టమైనటువంటి ప్రణాళికను రూపొందించి రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు మరియు ఎరువులు పురుగుమందులను వ్యవసాయ పనిముట్లను సబ్సీడీ రూపంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు భోగి సారంగపాణి, భీమగాని మల్లయ్య, ఐలయ్య, ఐఎఫ్‌టియు నాయకులు గొర్రె ప్రదీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మిని స్టేడియంలో కబడ్డీ,రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించిన డివైఎస్ఓ

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త



నర్సంపేట మిని స్టేడియంలో కొనసాగుతున్న కబడ్డీ,రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాలను డివైఎస్ఓ సత్యవాణి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదుశాల మేరకు జిల్లా కలెక్టర్ వరంగల్ వారి అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో మిని స్టేడియం నర్సంపేటలో గత నెల రోజులుగా కొనసాగుతున్న కబడ్డీ,రెజ్లింగ్ క్రీడా వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించి క్రీడాకారులు హాజరు వివరాలను తెలుసుకొని స్టేడియంలో గల సౌకర్యాలను జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్ సత్యవాణి పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ సత్యవాణి మాట్లాడుతూ మిని స్టేడియం నర్సంపేటలో మే 1వ తేదీ నుండి వేసవి కబడ్డీ,రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని,ప్రతిరోజు శిక్షణ శిబిరానికి హాజరవుతున్న క్రీడాకారులకు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో క్రీడా సర్టిఫికేట్లు అందజేస్తామని,మిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్,ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యూకేషన్ ఎస్సార్ యూనివర్శిటీ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, స్టేడియం ఇన్చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో చిన్నారిని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు ఈర్ల అనూష శ్రీనివాస్ దంపతుల కూతురు వర్షిత నూతన వస్త్రలంకరణ వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, భూక్య సురేష్, బాదావత్ వీరు, ఇస్లావత్ స్వామి, తేజావత్ శివ, కిషోర్, రామ్‌సింగ్, రాజేందర్, షేక్ ఫయాజ్, శివ, అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రెటరీ విద్యార్థులపై మాట్లాడిన మాటలని ఖండిస్తున్నాం

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రెటరీ విద్యార్థులపై మాట్లాడిన మాటలని ఖండిస్తున్నామని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం నర్సంపేట ద్వారకపేట రోడ్డు కూడలిలో ఏబివిఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి మార్త నాగరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులలా సెక్రెటరీ అలుగు వర్షిణి ఐఏఎస్ విద్యార్థులపై మాట్లాడిన మాటలని ఖండిస్తు విద్యార్థులను చిన్న చూపు చూస్తూ విద్యార్థులను విద్యకు పరిమితం కాకుండా విద్యా సంస్థలలో పనులకు పరిమితం చేస్తూ విద్యార్థులతో చాకిరి చేయించడంలో భాగంగా తమ విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దేపదంలో కాకుండా విద్యార్థులను బానిసలుగా లేబర్స్ కూలీలుగా చుస్తూ వారిని విద్యకు దూరం చేయాలనే భావంతో మాట్లాడుతూ తన అహంకారాన్ని సాడిజాన్ని విద్యార్థుల భవిష్యత్తుపై చూపిస్తూ మాట్లాడుతున్న పరిస్థితి ఉందని వారు అన్నారు. విద్యార్థుల పట్ల చులకన భావనతో మాట్లాడినా అధికార గర్వపూరిత మాటలను అలుగు వర్షిణి వెంటనే వెనక్కు తీసుకోవాలని,విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.

## విత్తన షాపులను తనిఖీ చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం

నెక్కొండ, మే 30, ప్రభాతవార్త



మండలంలోని విత్తనషాపులను వ్యవసాయ శాఖ జిల్లా విత్తన టాస్క్‌ఫోర్స్ బృందం ఏడిఏ కే.దామోదర్‌రెడ్డి, నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విత్తన షాపులను తనిఖీ చేశారు. విత్తన బిల్ బుక్స్, రైతు వారి విత్తన రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, విత్తన నిల్వలను పరిశీలించి, రైతులకు అమ్మకాలు చేయు విత్తనాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను సమగ్రంగా నిర్వహించాలని విత్తన డీలర్లుకు తెలిపారు. రైతులు విత్తన బిల్లులను పంట పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు సిహెచ్. గోపాల్‌రెడ్డి, ఏ.నాగరాజు పాల్గొన్నారు.

## ఆదివాసులపై మోడీ ప్రభుత్వం నియంతృత్వ దాడులను ఆపాలి

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త




మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని అందుకు ప్రత్యక్ష నిదర్శనము ఆదివాసి మావోయిస్తులపై ఏకపక్ష దాడులను ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యపై ఎంత మాత్రం గౌరవమున్న తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య),ఎంసిపిఐయు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్‌లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరి వేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, యూపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు, సీనియర్ నాయకులు నాగెల్లి కొంరయ్య, జిల్లా డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, బుడిమె సురేందర్, పెద్దారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

మార్కెట్‌లోకి వచ్చే నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట ఏసిపి రవీందర్‌రెడ్డి అన్నారు. పోలీస్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా శాపుల్లో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి ఎలాంటి విత్తనాలు అమ్ముతున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కాబోతున్నందున రైతులు అప్పుడే తొందర పడవద్దన్నారు. కొంత మంది గుర్తింపు లేని కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఏడిఏ దామోదర్‌రెడ్డి, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ఏవో గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

<u>*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*</u>

తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలెం చిన్న రాజేందర్ మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉపాధి కూలీలకు మెరుగైన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కింద పేర్కొన్న డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలి. రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి . మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేసి కార్మికులకు ఇవ్వాలి . ఉపాధి హామీలో పనిచేస్తున్న భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలి. పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామపంచాయతీ నుండి విధిగా



అందించాలి . పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలి. 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలి. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలి . ఖాళీగా ఉన్న ఏపీఓ పోస్టులను భర్తీ చేయాలి. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి . సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలి. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలి . ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి జీతాలు పెంచాలి . వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలి, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలి, అర్హత కలిగిన వారికి ఎఫ్ఏలు గా ప్రమోషన్ ఇవ్వాలి . పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఉచిత వైద్యంతోపాటు, పనిచేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలి. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి , కూలీలకు పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలి, 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలి అన్నారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్, సిఐటియు ఉప అధ్యక్షుడు వెలిశెట్టి రాజయ్య ,ఐద్వా అధ్యక్షురాలు వంగల విజయలక్ష్మి ,డివైఎఫ్ఐ ఉప అధ్యరాలు బందు సుజాత, మల్లయ్యా, స్వాతి, కవిత, గోమతి, కవిత ప్రజలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు

<u>*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*</u>



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు వాణిజ్య శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూటి రాజేందర్ , జోగ బుచ్చయ్య , నరసింహారావు వేణుగోపాల్ యాదవ్, బ్రాంచ్ సెక్రటరీ షేక్ హుస్సేన్, నాయకులు సమ్మిరెడ్డి, చల్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

<u>*ములుగు, మే 30, ప్రభాతవార్త :*</u>



10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత మైన వాతావరణం లో నిర్వహించేం దుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావర్ణణలో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 930 నుండి మధ్యాహ్నం 1230 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోడీఈఓ పాణి, డిఎంహెచ్ గోపాల్ రావు , ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

### రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ నిబంధనలను ఎత్తివేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్య దర్శి దుగ్గి చిరంజీవి

<u>*తాడ్వాయి ప్రభాతవార్త (మే 30)*</u>

తాడ్వావాయి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం యూకే ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బస్సు హామీ తప్ప ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు అదేవిధంగా రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని 12 వేలకు తగ్గించి ఆ డబ్బులు కూడా వేయకుండా దాటేయాలని చూస్తున్నారా? ఇప్పటివరకు కేవలం 3 ఎకరాలు ఉన్న రైతులకు డబ్బులు పడ్డాయి కానీ మిగతా వారికి మాత్రం డబ్బులు పడలేదు వ్యవసాయం చేస్తున్న రైతులకు పెట్టుబడులకు మాత్రమే పండించిన పంట సరిపోతుంది ఇంకా అప్పుల మీద పడుతున్నాయి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ రైతుబంధు డబ్బులు అయినా రైతులకు మిగిలేవన్నారు ఇప్పుడు అప్పుల పాలై పోతున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం కింద సిబిల్ స్కోర్ పెట్టి అప్లికేషన్ పెట్టుకున్నా అందరినీ అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు ఇది కేవలం పార్టీ ప్రచారం కోసమే తప్ప పేదవాళ్ళని అభివృద్ధి చేయడానికి కాదు అనిదుయ్యబట్టారు . అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామన్నారు. కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అలెం అశోక్ మై పతి దశరథం దాసరి కృష్ణ కోరం ముత్తయ్య యుకె నాగేశ్వరరావు పోలబోయిన మల్లక్క తదితరులు పాల్గొన్నారు.




## సీఎం ఆర్ చెక్కుల పంపిణీ

### ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

<u>*మంగపేట మే30, ప్రభాతవార్త.*</u>

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మంగపేట మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కొన్ని అనివార్య కారణాల వాళ్ళ వైద్యశాల ఖర్చుల నిమిత్తం మండలం లోని వివిధ గ్రామాలలోనీ లబ్ధిదారుల కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.లబ్ధిదారులు జవంగుల రవీంద్ర మంగపేట ఒక లక్ష నలభై వేల రూపాయలు,శతకోటి రస్మిత, నర్సింహాసాగర్ 30,000 వేల రూపాయలు కొమ్ము రాకేష్,నర్సింహాసాగర్42,500 వేల రూపాయలుతోకల బాబు, రమణక్కపే24,000 వేల రూపాయలు శానం లక్ష్మి ,నర్సయ్య తిమ్మంపే17,500 వేల రూపాయలు అబ్బు స్వర్ణలత త్నిమ్మపేట,29,000 వేల రూపాయలుగుండు లలిత తిమ్మాంపే35,000 వేల రూపాయలుబట్ట మురళి,బీసీ కాలనీ రమణక్కపే1,40,000 వేల రూపాయలు కొత్తపల్లి రాబ్నిచ్చ పే44,000 వేల రూపాయలుమేడి పుష్పవతిరాజుపేట (దేవ నగారం)53,500 వేల రూపాయలుఎం దేవి కమలాపురం54,000 వేల రూపాయలుచింతానిప్పుల లక్ష్మి ,కమలాపురం19,000 వేల రూపాయలు పులి మరియకోమ్మటిపల్లి14,000 వేల రూపాయలు అల్లా శ్రీనివాస్ మల్లూరు37,500ఏంపల్లి నగేష్ మల్లూరు20,000 వేల రూపాయలు వనం సర్వేషంమంగపే28,000 వేల రూపాయలు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులు లబ్ది దారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, గ్రామ అధ్యక్షులు సదయ్ హుసేన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఉజ్వల్,డాక్టర్ రాంబాబు,బసరికాని హరికృష్ణ, పల్లె శోభన్, బసరికాని నాగార్జున, బోడ బొర్రయ్య,తదితరులు పాల్గొన్నారు.



# పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,మే30,(ప్రభాతవార్త): పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సి పాలిటిలోని ఆడిటోరియంలో చిన్నగూడూరు, మరిపెడ మండలాలకు చెందిన 77మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, 250మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 100మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ మండలంలో 900మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని వారు 600చదరపు గజాల లోపు ఇళ్లు నిర్మించుకోవాలన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు వెచ్చించి ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. వానాకాల సీజన్‌లో నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చేనెల 3నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేయడం జరుగుతుందన్నారు. భూభారతి ద్వారా నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, వెంకటరెడ్డి, రవినాయక్, ఐలమల్లు, దశరథం, అప్సర్, తహశీల్దారు కె.కృష్ణవేణి, ఎంపిడివో విజయ, ఎంఈవో అనితాదేవి, ఆర్.ఐ శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

## గ్రామపాలన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

**-జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు 130మంది హాజరు కాగా 110మంది అర్హత సాధించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తెలిపారు. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా 103మంది అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాల రాగానే ఎంపికైన వారిని ఆయా గ్రామాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, సూపరింటెండెంట్ మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే30,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు జూన్ 14, 15తేదీల్లో గిరిజన భవన్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎం.జితేందర్‌రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 11,13,15,17,19 వయసు విభాగాలతో పాటు మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు మాత్రమే పాల్గొనాలని సూచించారు. క్రీడలు సింగిల్స్, డబుల్స్, మిక్స్ డబుల్స్ విభాగాల్లో ఉంటాయని, ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ ఏజ్‌గ్రూప్‌తో పాటు, అప్పర్ ఏజ్‌గ్రూప్‌లో మొత్తంగా మూడు ఈవెంట్‌లలో ఆడడానికి అవకాశం ఉందన్నారు. ఎంట్రీలకు జూన్ 10వ తేదీ సాయంత్రం 4గంటల వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. సింగిల్స్ గ్రూప్‌లకు ఎంట్రీ ఫీజు రూ.300, డబుల్స్ ఏజ్‌గ్రూప్‌లకు రూ.500, మిక్స్ డబుల్స్ విభాగాలలోని అన్ని ఏజ్ గ్రూప్‌ల వారికి రూ.500 నిర్ణయించడం జరిగిందన్నారు. పూర్తి వివరాలకు కొమ్ము రాజేందర్ సెల్: 9885160230, సతీష్ సెల్:8008204127నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. వారి వెంట ఆర్.సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

## ఘనంగా సుదర్శనచక్రం పునప్రతిష్టాపన

మహబూబాబాద్ టౌన్,మే30,(ప్రభాతవార్త): మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అతిపురాతనమైన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సుదర్శనచక్ర పున ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆలయ విమాన గోపురంపై ఏర్పాటు చేసిన సుదర్శనచక్రం స్థానంలో మరో సుదర్శన చక్రాన్ని పునఃప్రతిష్టించడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణా చార్యుల నేతృత్వంలో వేదపండితులు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. జూన్ 3,4,5వ తేదీల్లో ఈ పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భిన్నమైన సుదర్శనచక్రాన్ని తొలగించి మంత్రపూరిత శక్తిని కలశమునందు ఆహ్వానించి గర్భాలయంలో భద్రపరిచారు. ఈ మేరకు కళావాహన హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలో అర్చకులు గౌతమ్‌పురోహిత్, దత్తు, ఆలయ కమిటీ నిర్వాహకులు చావల బాపురెడ్డి, సింగ మనోహర్, మోగిలి ప్రసాద్‌రెడ్డి, కొల్లూరు రవికుమార్, ఇనుగాల సుధాకర్‌రెడ్డి, గాంతి మధుసూదన్‌రెడ్డి, మొగిలి మధుకర్‌రెడ్డి, పర్కాల ఉపేందర్‌రెడ్డి, బోనగిరి గిరిధర్‌గుప్తా, కైరంకొండ లలిత, బవిరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**-రూరల్ సిఐ పి.సర్వయ్య**

మహబూబాబాద్ టౌన్,మే30,(ప్రభాతవార్త):



బక్రీద్ పండుగ సమీపిస్తున్న వేళ గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సర్వయ్య హెచ్చరించారు. శుక్రవారం జమాండ్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ గో రవాణా చేయవద్దని ఎవరైనా అక్రమంగా గోవులను రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి వెంట ఎస్సై దీపిక, పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు.

# వేసవి కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా పూర్తి

**-విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త): వేసవి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసినట్లు జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం వలన విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్ల మన్నెగూడెం సబ్‌స్టేషన్, గంగారం, బొమ్మకల్, ఉప్పరిగూడెం ప్రాంతాల్లో ఐదు కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్‌లను నెలకొల్పామన్నారు. ఎల్లంపేట, డోర్నకల్ ప్రాంతాల్లో 5ఎంవిఏ నుండి 8ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్‌ల సామర్థ్యం పెంచడం



జరిగిందన్నారు. ఇప్పటి వరకు 244కొత్త ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని, 119ట్రాన్స్ ఫార్మర్‌ల సామర్థ్యం పెంచామని తద్వారా ఓవర్‌లోడ్ ఇబ్బంది లేకుండా చేశామన్నారు. మహబూబాబాద్ టౌన్, రూరల్, డోర్నకల్, కొత్తపేట, కేసముద్రం, కురవి, మరిపెడ, తొర్రూరులో ఓవర్‌లోడ్ తగ్గించగలిగామన్నారు. ఇది వరకు 33/11కెవి సబ్‌స్టేషన్‌లలో ఒకే విసిబిపై 2అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11కెవి ఫీడర్లు ఉండేవన్నారు. ఎక్కడైతే వోల్టేజ్‌కు అనుగుణంగా హెచ్చుతగ్గులు లేకుండా ఉండడానికి లైన్‌లలో 55, 600కెవిఎఆర్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్రస్థాయిలో పెట్టడం జరిగిందని, అలాగే 33/11కెవి సబ్‌స్టేషన్‌లలో 12, 1ఎంవిఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్‌లు ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తున్నామన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినందున ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్కఉద్యోగి నిబద్ధతతో పనిచేయడం వలనే విజయవంతమైందన్నారు. వారి వెంట విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త): ఈ నెల 25న వార్త దినపత్రికలో ప్రచురితమైన 'అడవిని తలపిస్తున్న మానుకోట మున్సిపాలిటి వీధులు' అనే కథనానికి స్పందన లభించింది. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వెంటనే సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి పలు కాలనీలలో పాటు ఎల్.ఐ.సి కార్యాలయ వెనుక భాగంలో ఉన్న కాలనీలోని సైడ్ కాలువల్లో పెరుకపోయిన చెత్త, కాలువకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగింప చేశారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యను పరిష్కరించడంలో కృషిచేసిన వార్త దినపత్రిక విలేఖరిని అభినందించి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇసుక మాఫియాను అరికట్టడంలో అధికారులు విఫలం

**ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో**

**అక్రమాలకు పాల్పడితే చర్యలు**

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నరసింహుల పేట.. మే 31 ప్రభాతవార్త....*

ఇసుకను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్షి శ్రీ చెక్కుల ఇండ్ల పట్టాల పంపిణీ రాజీవ యువ కిరణాల రుణమాఫీ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పదేపదే మండలంలో ఇసుకను నియంత్రించాలని పలు సభలో సమావేశాల్లో అధికారులను హెచ్చరించినప్పటికీ ఇసుకను అరికట్టడంలో అధికారులు ఎందుకు నిరక్ష్యం వహిస్తున్నారు ఇప్పటికైనా ఇసుకను తరలించే వారి వివరాలను సేకరించి



తక్షణమే నియంత్రించాలని అధికారులకు ఆదేశించారు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడీపై గ్యాస్ 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ నిరుద్యోగుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు నిరుద్యోగ ఉద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ కిరణాల ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం రుణాలు రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ 500 రూపాయలు పంట బోనస్ మహిళలకు వడ్డీ లేని రుణాలు సన్న బియ్యం నిరుపేదల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు రాజీవ ఆరోగ్య శ్రీ పథకం ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సంక్షేమ దృష్టి పెట్టుకొని ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల నుండి అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో యాకయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రమేష్ క బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ నాయకులు దాసురు నాయక్ శ్రీనివాస్ రామకృష్ణ ఏకే ఖాన్ సతీష్ గౌడ్ శ్రీనివాస్ మధు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది నిరక్ష్య వహిస్తే చర్యలు

**అదనపు కలెక్టర్ కె వీర బ్రహ్మాచారి**

*నరసింహుల పేట.. మే 30 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని ఎవరైనా రైతుల పట్ల నిరక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ కే వీర బ్రహ్మాచారి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతులతో పాటు బోనస్తో రైతులు సన్న రకం ధాన్యాన్ని ఎక్కువ సాగు చేశారని గత ఏడాది కంటే ఐదు రేట్లు అధికంగా ధాన్యం దిగుబడి రావడం జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రైతులు పోసిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు ఈ కొనుగోలు కేంద్రాల్లో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని రెండు రోజుల్లో కాంటాలు సిబ్బంది చొరవ తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పౌరసరపసార శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి ఏవో వినయ్ కుమార్ ఆర్ ఐ అఖిల్ సిబ్బంది రాఖి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

*నర్సంపేట, మే 30, ప్రభాతవార్త*



నకిలి విత్తనాలు, పురుగుమందులు అమ్మితే అట్టి వ్యాపారులపై చర్యలు తప్పవని వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలోని విత్తన దుకాణాలను జిల్లా సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రైతులు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అదికృత డీలర్ దగ్గరే కొనాలని, సీడ్ ప్యాకెట్‌పై అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయో చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలతో బిల్లు తీయాలని, బిల్లు, కలి ప్యాకెట్లు పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకోవాలని ఈ తనిఖీలో సబ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వ్యవసాయ అధికారులు కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 30*



మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ ఆవరణలో సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి జల్లే జయరాజు సిఐటియు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందని ఆనాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులు, ప్రజలు, రైతులు సబ్బండ వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉంటుందని దేశంలో పరిపాలిస్తున్న నాయకులు ప్రజలకు నష్టం కలిగించే విధంగా నల్ల చట్టాలను చేస్తూ వారి హక్కులు కాలరాస్తుందని అన్నారు రాబోయే కాలంలో కార్మికులకు, రైతులకు, ప్రజలకు నష్టం చేకూర్చే నల్ల చట్టాలను విరమించుకునే వరకు నిరంతర పోరాటాలు నిర్వహించేందుకు కార్మికులు ప్రజలు రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు అల్లపు రాములు బొల్లు కృష్ణ కుల్ల సాంబయ్య పింగిలి యాదగిరి ముసుకు జన్నయ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, మే 30, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో జూన్ 1వ తేదిన ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఆలయ ట్రస్ట్ చైర్మన్, శాశ్వత ధర్మకర్త. తాటిపెల్లి రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసిన శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ద్వితీయ వారోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఆదివారం ఉదయం ముందుగా పుణ్యాహవచనం, ధ్వజారోహణం, సకల దేవత అవాహనం, రుద్రాభిషేకం, రుద్రహోమం, నవగ్రహ సకల దేవతహోమం, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, మహాఅన్నపూజ, మహాఅన్నదాన ప్రసాద వితరణ స్వామివారి ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. అందుకు మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు దేవతామూర్తుల అనుగ్రహం, దీవెనలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా, శాశ్వత ధర్మకర్తలు తాటిపల్లి వంశస్తులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు, పురుగుమందులపై అవగాహణ

*నెల్లికుదురు, మే 30, ప్రభాతవార్త*



ప్రస్తుతం రాబోతున్న వర్షాకాల సీజన్లో రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులపై వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ శాఖలు ఆద్వర్యంలో సంయుక్తంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన డీలర్లకు అవగాహణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన మహాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ....ప్రతి విత్తన డీలర్ నాణ్యమైన ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులనే రైతులకు విక్రయించి తగిన రశీదు తప్పనిసరిగ్గా ఇవ్వాలని, సంబందిత షాపుల వద్ద స్టాక్ రిజిస్టర్లను నిర్వహించాలని సూచించారు. నఖిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నరేష్, మండల వ్యవసాయ అధికారి యాస్మీన్, ట్రైనీ ఎస్సై శివరామకృష్ణ, మండలంలోని వివిద గ్రామాల పర్టీలైజర్సు షాపుల నిర్వహాకులు, ఆగ్రోస్, పిఏసిఎస్ పర్టీలైజర్సు నిర్వాహాకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

*చిన్నగూడూరు, మే 30, ప్రభాతవార్త*



ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని మండలంలోని గుండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. నూతన విద్యాసంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉపాధ్యాయ బృందం, గ్రామపెద్దలతో బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నమోదుకు గ్రామస్థులు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగన్న, రంజిత్‌రెడ్డి, స్టాలిన్, గునిగంటి మోహన్, ఉపాధ్యాయులు సురేష్, హేమ, రాంబాబు, వీరేందర్, అంగన్వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి

*నరసింహుల పేట.. మే 30 ప్రభాతవార్త.*

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని మండల అభివృద్ధి అధికారి కిన్నరి యాకయ్య అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అంజయ్య పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో అంజయ్య దంపతులను ఘనంగా సన్మానించి కార్యాలయంలో విధులు నిర్వహించేటప్పుడు వివిధ పనుల నిమిత్తం కార్యాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా వారికి తగిన సమాచారం ఇచ్చి ప్రజల మన్నన పొందిన మంచి అధికారి అంజయ్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్ వినోద్ సుధాకర్ రవికుమార్ వెంకన్న సాయి కృష్ణ సాయి కృష్ణ రబ్బానీ మోనిక బేగం శ్రీకాంత్ బాలాజీ వెంకట్రాం రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల గోస తీర్చిన కాంగ్రెస్ సర్కారు

*పరకాల మే 30 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ సర్కారు పంచాయతీల గోస తీర్చిందనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం గత బీఆర్ఎస్ సర్కారు నిరక్ష ్యంతో రాష్ట్రంలోని పంచాయతీలకు బిల్లులు రాక, పనులన్నీ పడకేశాయని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటు పడ్డాయనీ, సకాలంలో బిల్లులు అందక కాంట్రాక్టర్లు, పారిశుధ్య కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించేందుకు నాటి సర్పంచ్ లు అప్పుల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ డీ ఎఫ్ నిధులను కూడా సకాలంలో విడుదల చేయకపోవడంతో అనేక పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న దాదాపు 10 వేల బిల్లులను విడుదల చేసినట్టు తెలిపారు. ఏకంగా 153 కోట్ల రూపాయలను తెలంగాణ కాంగ్రెస్ సర్కారు విడుదల చేయడంతో పంచాయతీలకు ఇబ్బందులు తొలగినట్టు వివరించారు. అంతేకాకుండా పాత బకాయిలన్నింటినీ విడుదల చేసి, 2024 ఆగస్టు వరకు పెండింగ్ లో ఉన్న రూ.10 లక్షల లోపు బిల్లులకు ప్రాధాన్యతనిచ్చినట్టు వెల్లడించారు. వాటన్నింటినీ ఒకే విడతలో చెల్లించడంతో 9,990 బిల్లులను క్లియర్ అయినట్టు వివరించారు. కేవలం పెండింగ్ బిల్లులు మాత్రమే కాదనీ, స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద చేపట్టిన వివిధ పనులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్లు విడుదల చేసిందన్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, డ్రయినేజీ వ్యవస్థలు, సామాజిక సౌకర్యాల కల్పన వంటి పనులకు ఈ నిధులు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో గత సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి*

పరకాల మే 30( ప్రభాత వార్త)కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మ కొండ భవాని నగర్ లోని అయన నివాసంలో పరకాల నియోజకవర్గం లోని మండలాలు , డివిజన్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీ, డైరీ లను టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య తో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తునే ప్రతిపక్ష ఆరోపణలను తిప్పికొట్టడంలో వేగంగా సమయోచితంగా స్పందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని,ప్రత్యర్థి పార్టీల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతునే కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. కలిసికట్టుగా పని చేస్తున్నందునే కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళుతున్నాయన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేహాల్, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీ నుండి మంద కృష్ణ మాదిగ రాక

### వరంగల్ రైల్వే స్టేషన్ లో స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలిరావాలి.

### సాయంత్రం కాళోజీ కళా క్షేత్రంలో సభ ఎం ఆర్ పి ఎస్

*మే 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును స్వీకరించి ఢిల్లీ నుండి మందకృష్ణ మాదిగ నేడు వరంగల్ నగరానికి విచ్చేయుచున్నారని, ఘనంగా స్వాగతం పలకడానికి వరంగల్ రైల్వే స్టేషన్ వేదికగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ పురస్కారం మందకృష్ణ మాదిగ కి లభించడం మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. తరతరాలుగా సమాజం నుండి వెలివేతకు అంటరానితనానికి గురై అవమాన పడ్డ జాతికి మందకృష్ణ మాదిగ వల్లనే నేడు గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆధునిక భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడ్డ ఒకే ఒక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రలో నిలబడుతుందని అన్నారు. ఇంత గొప్ప ఉద్యమాన్ని నడిపించిన మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని చూసి మాదిగ జాతి అలాగే సమాజం గర్వపడుతుందన్నారు. పద్మశ్రీ పురస్కారం స్వీకరించి ఢిల్లీ నుండి నేరుగా వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘనంగా స్వాగతం పలకడం మాదిగ జాతి బాధ్యత అని అన్నారు. మంద కృష్ణ మాదిగ శనివారం సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకుంటారని,అక్కడ ఘనంగా స్వాగతం పలుకుతామని, అక్కడ నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేసిన తర్వాత రైల్వే స్టేషన్ నుండి వాహనాల ద్వారా ర్యాలీగా హెడ్ పోస్ట్ ఆఫీస్, వరంగల్ చౌరస్తా, పోచమ్మ మైదానం, ఎంజీఎం, ములుగు రోడ్డు, హన్మకొండ చౌరస్తా, అశోక జంక్షన్ నుండి హనుమకొండ బస్టాండ్ మీదుగా కాలోజీ కళాక్షేత్రం వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. అనంతరం కాళోజి కళాక్షేత్రంలో జాతీయ స్థాయిలో సభను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయిలో అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ శ్రేణులు కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ , బొడ్డు దయాకర్ మాదిగ , ఎంఎస్పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాథ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ , ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎస్ నరేంద్ర బాబు మాదిగ , పుట్ట రవి మాదిగ , కొయ్యడ మల్లేష్ మాదిగ , మంద రాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎంవైఎస్ జాతీయ నాయకులు చేతల్ల శివ మాదిగ కందికట్ల విజయ మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను చేసిన నేరమేంటి

### 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కీ సేవ చేయడమేనా

*బొమ్మలరామారం, మే 30 ప్రభాతవార్త:*

నేను చేసిన నేరమేంటి 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడమేనా....? అని యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి భగవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యుక్త వయసు నుండే ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాలుగా ఎనలేని సేవ చేశానని పార్టీ మాత్రం నన్ను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరికి టికెట్ ఇచ్చిన వారి గెలుపులో కీలక భాగస్వామ్యం అయ్యానని, గ్రామస్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన నాయకులకు వారి గెలుపుకు పని చేశానని ఆయన అన్నారు.ఒకవేళ మర్రి భగవంత రెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వకపోతే పార్టీలో చీలికలు ఏర్పడతాయని పార్టీకి తీవ్ర నష్టం వాటిలితుందని నిర్మొమాటంగా కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు. అధిష్టానం పునరాలోచన చేసి అధ్యక్ష పదవికి ఆటంకం లేకుండా సుముఖం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హోదా కల్పించాలి

*వలిగొండ మే 30 ప్రభాతవార్త:*

మండ్నలలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డి యం ఎన్ హెచ్ ఓ అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని, మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు. గతంలో ఇదే రకంగా డిప్యూటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని, వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్,సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మామిడిగూడెంలో నేడే శ్రీ సీతారామచంద్రస్వామి శంకుస్థాపన

*గంగారం మే 30 ప్రభాతవార్త*

గంగారం మండలం మామిడిగూడెంలో శ్రీ సీతారాంచంద్రస్వామి



శంకుస్థాపన కార్యక్రమం పంచాయతీరాజ్ స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క చేతులమీదుగా శనివారం ఉదయం శంకుస్థాపన చేయబడును కావున మండల అధికారులు అనదికారులు మాజీ ప్రజాప్రతినిధులు యువత అందరూ సకాలంలో విచ్చేసి మచే నిర్మించబడే శ్రీ సీతారమచంద్ర స్వామి దేవస్థానంలో భాగస్వాములు కాగలరాని శ్రీ సీతారమచంద్ర కమిటీ మండల ప్రజలను కోరారు

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన అధికారులు

*గూడూరు, మే 30, ప్రభాతవార్త*

లోని ఓ ఎరువుల దుకాణాన్ని అధికారుల బృందం శుక్రవారం తనిఖీ చేసింది. నకిలీ విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం నిఘా పెంచిన నేపథ్యంలో అధికారుల తనిఖీల ప్రక్రియ కొనసాగుతున్నది. ఇందులో భాగంగా మండలానికి చెందిన టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం గూడూరు లోని ప్రధాన రహదారిపై ఉన్న ఓ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని స్టాకును పరిశీలించి నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు, బిల్లులను పరిశీలించారు. విత్తనాలు, ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతులకు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ నాగ భవాని, సీఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ లు పాల్గొన్నారు.

## నేను చేసిన నేరమేంటి

### 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కీ సేవ చేయడమేనా

*బొమ్మలరామారం, మే 30 ప్రభాతవార్త:*

నేను చేసిన నేరమేంటి 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడమేనా....? అని యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి భగవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యుక్త వయసు నుండే ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాలుగా ఎనలేని సేవ చేశానని పార్టీ మాత్రం నన్ను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరికి టికెట్ ఇచ్చిన వారి గెలుపులో కీలక భాగస్వామ్యం అయ్యానని, గ్రామస్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన నాయకులకు వారి గెలుపుకు పని చేశానని ఆయన అన్నారు..ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచన చేసి మండల కేంద్రానికి చెందిన మర్రి భగవంత రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఇస్తే గ్రామస్థాయిలో ఎక్కువ పట్టు ఉంటుందని, గత 15 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్ష పదవి మండల కేంద్రానికి కాక మండలంలోని ఇతర గ్రామాలకు నాయకులే అధ్యక్ష అనుభవించారని మర్రి భగవంతుడికి అధ్యక్ష పదవి వస్తే మండల కేంద్రంలో మంచి పట్టు ఉంటుందని ఎమ్మెల్యే ఎలక్షన్లో 800 పైగా పైచిలుకు ఓట్లు లిడు వచ్చిందని స్థానిక ఎలక్షన్లో కూడా ఇదే రిపీట్ అవుతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో విజయాలు సాధిస్తారని లేకపోతే స్థానిక సంస్థ ఎన్నికల్లో బోల్తాపడటం తప్పదని పలువురు కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు అధిష్టానం పునరాలోచన చేసి అధ్యక్ష పదవికి ఆటంకం లేకుండా సుముఖం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

# విద్యవిషయమై నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేదిలేదు

**- విద్యకు అత్యధిక ప్రాధాన్యత**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్య విషయమై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలో పర్యటించారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లిలో ఉన్న గోలి రామలింగయ్య స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కళాశాలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాలలో మౌళిక వసతుల కల్పన కొరకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. నియోజకవర్గంలో 2025-26విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తరగతులు ప్రారంభించుకోబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకల నెరవేరిందన్నారు. మార్చి నెలలో 8కోట్లతో నూతన డిగ్రీ కళాశాల మంజూరైందన్నారు. ఈసందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిగ్రీకళాశాలకు అవసరమైన అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పాటుకు మంజూరు కావడం జరిగిందన్నారు. బీఎ, బీకాం కంప్యటర్, బీఎస్సీ కంప్యూటర్, ఎంపీసీ, బీజడ్‌సీ లైఫ్ సన్సెస్, కంప్యూటర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 240సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూతన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌకర్యాలతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీ కళాశాల భవనం విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించి త్వరలోనే టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కమిట్మెంట్‌తో పనిచేసే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరుశాతం పెరుగుతుందన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులంతా కలిసి డ్రైవ్ చేపట్టి మౌలిక వసతులతోపాటు మంచి ఉత్తీర్ణతశాతం పెరిగే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని విద్యాలయాల్లో మౌలిక వసతుల ఏర్పటుకోసం 10కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, సోషల్ వెల్ఫేర్ డీఈ ఆర్డిఓ డిఎస్ వెంకన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిపై తహసీల్దార్లకు అవగాహన

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ భారతిని అవగాహనతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భూభారతి పోర్టల్‌పై అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్‌సింగ్ తో కలిసి కలెక్టర్ తాసిల్దార్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి పోర్టల్‌లో సూచించిన విధంగా ఒక్కొక్క అంశాన్ని వివరంగా వివరిస్తూ వాటిపై తాసిల్దార్లకు అవగాహన పరిచారు. ప్రతీదరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సజావుగా పూర్తి చేస్తూ వేగవంతంగా చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపడం జరిగిందని ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా స్వీకరించిన దరఖాస్తులను సబ్జెక్టులవారిగా విభజించుకోవాలని తద్వారా వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. నిర్దేశించుకున్న లక్షాలను నిర్ణీత సమయంలో గానే పూర్తి చేయాలన్నారు. సంబంధిత గ్రామాలకు వెళ్లి అధికారులకు ఆయా గ్రామాల భూరికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్ హనుమంత నాయక్, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



## వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఏరియా జిఎం

*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక సుభాష్ కాలనీ, ఎండి క్వార్టర్స్ స్టేడియం లో జరగబోవు వేడుకల ఏర్పాట్లను పరిశీలించారని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలిపారు. జిఎం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల నిర్వహణపై సబ్బందిత శాఖల అధికారులు తో ఆయన జూన్ 2న జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో,సంయుక్తంగా పనిచేయాల్సిందిగా కోరారు. స్టేడియం లో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని , స్టేజిని సుందరంగా పూలమొక్కలతో అలంకరించాలని, ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ అనుసరిస్తూ ప్రముఖులు ,మీడియా, కళాకారులను ,ఉన్నతాధికారులను, ఉద్యోగుల కుటుంబాలకు ,పరిసర ప్రాంతాల ప్రజలకు, సిట్టింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేసారు. విద్యుత్ సరఫరా కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా ఏరియా ఇంజనీర్ డిపార్ట్మెంట్ వారిని ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఏలాంటి పొరపాట్లు ఆస్కారం ఇవ్వకుండా అధికారులు ఏర్పాటులను జాగ్రత్తగా నిర్వహించాలని స్పష్టం చేశారు, జిఎం కార్యాలయంలో, వేడుకలు నిర్వహించే స్టేడియంలో, విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. సెక్యూరిటీ సిబ్బందిని అవసరం మేరకు ఉపయోగించాలని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కు ఆదేశించారు. ఉదయం 7 గం++ జరిగే తెలంగాణ రన్ విజయవంతం చేయాలని, సూచించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి జిఎం ఆఫీసు వరకు రన్ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, డీజీఎం సివిల్ రవికుమార్ , ఎన్విరల్ న్మెంట్ అధికారి పోషమల్లు, ఎస్ ఈ బాలరాజు, ఎస్ ఈ అరుణ్ ప్రసాద్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

# మొలకెత్తలేదా.. ఐతే సైంటిస్టును పంపిస్తాలే..!

**- రైతుతో ఎరువుల కంపెనీ డీలర్ నిర్లక్ష్య ధోరణి**

**- ఆరు రోజులైనా మొలకెత్తని వరివిత్తనాలు**

*బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :*

అసలే నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్న తరుణం.... ఈ నేపథ్యంలో ఓ కంపెనీకి చెందిన వరి విత్తనాలు మొలకెత్తడం లేదని రైతు ఆవేదన పడుతుంటే ఎరువుల దుకాణం యజమాని సైంటిస్ట్ నీ ఇంటికి పంపిస్తా లే... అంటూ రైతును చిన్నచూపుతో హేళనగా మాట్లాడరని రైతు గొడుగు సతీష్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన బాధిత రైతు గొడుగు సతీష్ మాట్లాడుతూ.. జనగామ జిల్లా కేంద్రంలోని జెకెఎస్ ఎరువుల దుకాణంషాపులో 10కిలోలకు చెందిన 10బ్యాగులను జీకే పద్మ అనే వరి







వంగడలను రూ.8800లకు ఈ నెల 23తేదిన కొనుగోలు చేశానని తెలిపారు. కాగా, జీకే పద్మ వరి వంగడాలను ఇంటికి తీసుకొచ్చి నీటిలో నానబెట్టగా సరిగా మొలకెత్తలేదు. అలా ఆరు రోజులు గడిచినా కూడా తీరాచూసి ఈవిషయమై సంబదిత వరి వంగడం డీలర్‌ను రైతు గొడుగు సతీష్ సంప్రదించగా రైతు ఇంటి వద్ద కూడా పరిశీలించి చూశారని, అలాగే రైతు జీకే పద్మ కంపెనీ డీలర్ వరి వంగడాలను జెకెఎస్ ఎరువుల దుకాణ వద్దకు తీసుకెళ్లి ఒకరోజు నీళ్లలో నానబెట్టి పరిశీలించగా మొలకెత్తలేదని తెలిపారు. వరి వంగడాల మొలకెత్తని విషయం గురించి రైతు జెకేఎస్ యజమానిని జీకే కంపెనీ డీలర్‌ను బాధిత రైతు గొడుగు సతీష్ ప్రశ్నించగా... ఐతే సైంటిస్టులను మీ ఇంటికి పంపిస్తాలే ఎందుకు మొలక రాలేదు అనే విషయాన్ని పరిశీలించి వివరిస్తారని నిర్లక్ష్యధోరణితో రైతుకు సమాధానం తెలపడం జరిగిందని రైతు గొడుగు సతీష్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రైతు సతీష్ మాట్లాడుతూ జేకేస్ ఎరువుల దుకాణం యజమాని తనకు నకిలీ విత్తనాలు అమ్మాడని జీకే పద్మ కంపెనీపై కూడా ఉన్నతాధికారులు చర్యతీసుకొని తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,మే30,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎనిమిది పాఠశాలలకు కేజీబివి, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలలకు



ఆరు నుండి పదొవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించామన్నారు. గత కేసీఆర్ పాలనలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని వారిని చక్కదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, వెంకటరెడ్డి, రవినాయక్, దశరథం, ఎంఈవో అనితాదేవి, తహశీల్దారు కృష్ణవేణి, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.